విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

మంగళవారం 6 ఫిబ్రవరి 2024 8పేజీలు

గరికపాటి రాజారావు ఆశయాలను కొనసాగిద్దాం

విశాలాంధ్ర-తిరుపతి : గరికపాటి రాజారావు 109 జయంతి సందర్భంగా తిరుపతి బైరాగి పట్టిన లోనే సిపిఐ కార్యాలయంలో గరికపాటి రాజారావు చిత్రపటానికి ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి తిరుపతి జిల్లా సమితి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్

2లో

ప్రాణం తీసిన

ఈత సరదా

- నీటి కుంటలో పడి ముగ్గురు చిన్నారుల మృతి

వివరాలు మెయిన్‌లో

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం పాటించకపోతే

కఠిన చర్యలు: కమిషనర్

2లో

ప్రభుత్వ భూమికి...

పట్ట పగలే కంచె

----- మౌనం పాటిస్తున్న అధికారులు -----

విశాలాంధ్ర-తొట్టంబేడు :

తొట్టంబేడు మండలంలో ప్రభుత్వ భూములకు రక్షణ లేకుండా పోతోంది. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అక్రమార్కులు ప్రభుత్వ భూములను దర్జాగా కబ్జా చేస్తున్నారు. అడ్డుకోవడానికి యత్నించే రెవిన్యూ అధికారులపై రాజకీయ ఒత్తిళ్లు తెస్తున్నారు. అధికారపార్టీ నేతల ఒత్తిళ్లతో రెవిన్యూ అధికారులు ఏం జరగనట్లు మౌనం పాటిస్తున్నారు. తాజాగా ఆదివారం ఓ వ్యక్తి ప్రభుత్వ భూమికి పట్టపగలే కంచె వేశాడు. ఈ విషయం కొందరు రెవిన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా అటువైపు వెళ్లలేదు. అది సెటిల్ మెంటు భూమి అంటూ మిన్నకుండి పోయారు. ఆక్రమణకు గురైన భూమి విలువ సుమారు రూ.5కోట్లు ఉంటుందని అంచనా. ఇందుకు సంబంధించి వివరాలు పరిశీలిస్తే... తొట్టంబేడు మండలం చెరకు రాగప్పనాయుడు కండ్రిగ రెవిన్యూ పరిధిలో సర్వే నంబరు:52 సుమారు 2.35ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. వాస్తవానికి ఇది కాలువ పోరంబోకు. గతంలో తొట్టంబేడులో పని చేసిన ఓ తహసీల్దారు రికార్డులు తారుమారు చేసి సెటిల్ మెంటు భూమిగా మార్చారు. ఈ అక్రమంపై పత్రికల్లో కథనాలు రావడంతో ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు విచారణ చేశారు. ఇది ప్రభుత్వ భూమి అని నిర్ధారించారు.

2

జీ 'ఢీ' నెల్లూరులో కుదరని సయోధ్య ...?

జనసేన టిడిపి దూరం.. దూరం - నేడే చంద్రబాబు రాక - గంగాధర నెల్లూరులో బహిరంగ సభకు ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర-వెదురుకుప్పం: రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వాన్ని ఓడించడమే లక్ష్యంగా టిడిపి అధినేత చంద్రబాబు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పొత్తులు కుదుర్చుకొని ముందుకు సాగుతుంటే గంగాధర్ నెల్లూరు నియోజక వర్గంలో మాత్రం టిడిపి జనసేన ఒకరికి ఒకరు సంబంధం లేకుండా ఎవరికి వారు య మునా తీరే చందంగా వ్యవహరి స్తున్నారు. ఈ నియోజకవర్గంలో టిడిపి ఇన్చార్జిగా డాక్టర్ థామస్, జనసేన ఇన్చార్జిగా పొన్న యుగంధర్ కొనసాగుతున్నారు. రాష్ట్రంలో పలుచోట్ల ప్రభుత్వ వైఫల్యాల్ని ఈ రెండు పార్టీలు ఉమ్మడిగా ప్రజల వద్దకు తీసుకెళ్లే కార్యక్రమాలు చేస్తున్నారు. అయితే గంగాధర్ నెల్లూరులో మాత్రం ఈ రెండు పార్టీల నాయ కులు వేరువేరుగా ప్రచారాలు సాగిస్తూ చంద్ర బాబు పవన్ కళ్యాణ్ లక్ష్యాలకు వ్యతిరేకంగా పొత్తును చిత్తు చేసే విధంగా వ్యవహారం నడుపుతున్నారని ప్రచారంలో ఉంది. అయితే సోమవారం బహిరంగ సభ ఏర్పాట్లు చేస్తున్న క్రమంలో అక్కడకు విచ్చేసిన జనసైనికులు తమ పార్టీ జెండాలు ఎక్కడా కనబడలేదని అసహనానికి గురయ్యారు. దీంతో కొందరు జన సైనికులు జనసేన పార్టీని అవమానిస్తున్నారని ప్రశ్నించడంతో అప్పటికప్పుడు కొన్ని జెండాలు తీసుకొని కట్టే ప్రయత్నం చేశారు. అదేవిధంగా నియోజకవ ర్గంలోని కొందరు టిడిపి నేతలు చంద్రబాబు రాక కోసం ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలలో ప్రోటోకాల్ పాటించకుండా ఫోటోలు వేయలేదని ఆలక భూనినట్టు సమాచారం. ఏది ఏమైనా అతి సమీపంలో సార్వత్రిక ఎన్నికలు వస్తున్న క్రమంలో జనసేన టిడిపిల మధ్య సమన్వయాన్ని చంద్రబాబు హితోపదేశం చేస్తారా అన్నది వేచి చూడాల్సిన పరిస్థితి. అదేవిధంగా నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో టిడిపి నాయకులు అక్కడక్కడ వర్గ విభేదాలు ఉన్న నేపథ్యంలో బహిరంగ సభకు కలిసికట్టుగా పనిచేసి సభను విజయవంతం చేస్తారా వేచి చూడాలి. గంగాధర నెల్లూరు నియోజకవర్గం ఏర్పడ్డాక ఒక్కసారి కూడా టిడిపి గెలుపొందని నేపథ్యంలో ఈసారి టిడిపి ఎమ్మెల్యే గెలుపొందడానికి చంద్రబాబు నాయకులకు, పార్టీ శ్రేణులకు హితోపదేశం చేస్తారని ద్వితీయ శ్రేణి నాయకులు చెబుతున్నారు. ఎట్టకేలకు చంద్రబాబు బహిరంగ సభ ఏర్పాట్లు సోమవారం సాయంత్రానికే దాదాపు గా పూర్తి చేశారు.

---- ఎరువుల సొమ్ము ----

రూ.5లక్షలు హాంఫట్..!

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం బోనుపల్లె రైతు భరోసా కేంద్రంలో లక్ష్మణ్ కుమార్ అనే ఉద్యోగి సుమారు రూ.5 లక్షలు ఎరువుల సొమ్మును కాజేశాడు. ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు ఎరువులు విక్రయిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా తొట్టంబేడు మండలంలోని బోనుపల్లె రైతు భరోసా కేంద్రంలో ఎరువుల విక్రయ కేంద్రం పెట్టారు. విక్రయించిన ఎరువుల సొమ్మును అక్కడ పని చేసే ఉద్యోగులు మార్క్ ఫెడ్ ఖాతాకు జమ చేయాల్సి ఉంది. అయితే ఇక్కడ వీఏగా పని చేస్తున్న లక్ష్మణ్ కుమార్ ఎరువులు విక్రయించిన సొమ్మును మార్క్ ఫెడ్ ఖాతాకు జమ చేయకుండా తన సొంత అవసరాలకు వాడుకున్నాడు. పది రోజుల కిందట వ్యవసాయశాఖ అధికారులు రైతు భరోసా కేంద్రం

2లో

పట్ట పగలే కంచె

(మొదటి పేజీ తరువాయి) ఈ భూమిలో హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేశారు. హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసిన తరువాత ఈ భూమిలో ఎవరూ ప్రవేశించలేదు. అయితే ఇటీవల ఆ భూమిలో ఎవరో హెచ్చరిక బోర్డులు తీసేశారు. ఆ తరువాత పథకం ప్రకారం ఓ వ్యక్తి కంచె వేస్తున్నారు. ఇది గమనించిన స్థానికులు కొందరు రెవిన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అది సెటిల్ మెంటు భూమి అంటూ వారు ఆవైపు కూడా కన్నెత్తి చూడలేదు. గతంలో ప్రభుత్వ భూమిగా ఉన్నది.... నేడు సెటిల్ మెంటు ఎలా అయిందో అర్థం కావడం లేదు. ఉన్నతాధికారులు స్పందించి ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని కాపాడాల్సి ఉంది.

స్పందన అర్జీలను వెంటనే పరిష్కరించాలి : కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు : స్పందనలో వచ్చే సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్ పేర్కొన్నారు ప్రతి సోమవారం చిత్తూరు జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించే స్పందనలో జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, డి.ఆర్.ఓ ఎన్.రాజశేఖర్ లతో, కలసి జిల్లా నలుమూలల నుండి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. ఇందులో భాగంగా మొత్తం218 అర్జీ లు వచ్చాయి. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్, డి.ఆర్.ఓలకు తమ విన తులను అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందన కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీల మీద తరచూ సమీక్షిస్తున్నారని, జిల్లా జాయింట్ కలెక్టర్, డి.ఆర్.ఓ లతో కలిసి జిల్లా అధికారులు వచ్చిన అర్జీల మీద సత్వరం చర్యలుగైకొని పరిష్కరించాల్సిందిగా జిల్లా అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

గరికపాటి రాజారావు ఆశయాలను కొనసాగిద్దాం

(మొదటి పేజీ తరువాయి) ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య హాజరై మాట్లాడుతూ గరికపాటి రాజారావు వైద్యుడు గా , నటుడు గా రచయితగా , ఓ దర్శకుడిగా , ఎంతో మంది ఉత్తమ నటులుగా తయారుచేసి సినీ రంగానికి అందించిన గొప్ప అభ్యుదయ వాదని కొనియాడారు . 1915 లో కృష్ణా జిల్లా పోరంకి లో జన్మించిన రాజారావు వివిధ కళా సంస్థలను ఐక్యం చేస్తూ 1943లో పృధ్వీరాజ్ కపూర్ కె.వి అబ్బాస్ హరి రవీంద్రనాథ్ చట్ట ఉపాధ్యాయ తదితరులతో కమిటీ ఏర్పడి అఖిలభారత ప్రజానాట్యమండలి ని స్థాపించారని తెలిపారు వైద్యరంగం లో కొందరికే జబ్బు నయం చేయొచ్చని కానీ సామాజిక పట్టిన జబ్బును నయం చేయాలంటే ప్రజా చైతన్యమే సరైన మార్గమని ఎంచుకొని కళల ద్వారా ప్రజా చైతన్యం తీసుకురావాలని 1953లో కొత్త కొత్త కళాకారులతో పుట్టిల్లు సినిమాను నిర్మించి ఉత్తమ నటులను తయారు చేసిన ఘనత గరికపాటి రాజారావు గారికి దక్కిందని అన్నారు ఉత్తమ నటులైన జమున అల్లు రామలింగయ్య నర్రా వెంకటేశ్వరరావు సంగీత దర్శకులు చలపతిరావు లాంటి మహానటుల ను ఈ సమాజానికి అందించాడని తెలిపారు అందుకోసమే ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి గా కవులు కళాకారులు వివిధ రంగా కళా సంస్థలను ఐక్యం చేసి ఆయన ఆశయాలను కొనసాగించే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు నేటి సమాజంలో పాలకుల తీరు కళల పట్ల నిర్లక్ష్య ధోరణి ఉండడమే కాకుండా కవులు రచయితలు కళాకారుల పై దాడులు చేయడం అక్రమ కేసులు పెట్టడం జైల్లో నిర్బంధించడం లాంటి అప్రజాస్వామిక చర్యలు చేపట్టడం సరైనది కాదని ప్రభుత్వాలే కళలను ప్రోత్సహించాలని కళాకారులను ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి జింక సహాయ కార్యదర్శి దప్పుసూరి, సీ పీ ఐ నగర కార్యదర్శి జె విశ్వనాథ్ , కె పద్మనాభ రెడ్డి , వి ఉదయ్ కుమార్, బండి చలపతి, ప్రవీణ్, హరి కృష్ణ, అల్లాబక్ష్ , సురేష్ , మునీస్వర్ తదితరులు పాల్గొన్నారు

కఠిన చర్యలు: కమిషనర్

విశాలాంధ్ర-తిరుపతి : తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం పాటించకపోతే తగిన చర్యలు తీసుకుంటామని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ ఐఏఎస్ హెచ్చరికలు జారీ చేసారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో సోమవారం ఉదయం ఐదు గంటల నుండి మస్టర్ పాయింట్ల వద్ద పారిశుద్ధ్య కార్మికుల అటెండెన్స్ వివరాలను, కొన్ని ఏరియాల్లో పరిశుద్ధం, కొన్ని దుఖాణాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకంపై తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్ పరిశీలించారు. తిరుపతి నగరంలోని తిరుచానూర్ రోడ్డు, రేణిగుంట రోడ్డు, ఓల్డ్ రేణిగుంట రోడ్డు, శ్రీనివాసపురం, నారాయణపురం సర్కిల్ మస్టర్ పాయింట్ల వద్ద హాజరు పట్టీకను కమిషనర్ పరిశీలించడం జరిగింది. లక్ష్మీపురం సర్కిల్లో ఒక బార్ వద్ద సింగిల్ యూజ్ ప్లాస్టిక్ గ్లాసులు విక్రయిస్తూ కనబడడంతో కమిషనర్ ఆదేశాల మేరకు ఐదు వేలు జరిమానా విధించడం జరిగింది. అదేవిధంగా రేణిగుంట రోడ్డులో రెండు దుఖాణాల ముందు చెత్త వేసి వుండడంతో ఆ రెండు దుఖాణాలకు రెండు వేలు చొప్పున కమిషనర్ ఆదేశాల మేరకు జరిమానా విధించడం జరిగింది. శ్రీనివాసపురంలో పర్యటిస్తూ కాలువల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, బ్లీచింగ్ పౌడర్ చల్లాలని ఆదేశాలు జారీ చేసారు. ఈ సందర్భంగా అక్కడున్న ప్రజలతో మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలని, చెత్తను ఎక్కడంటే అక్కడ వేయకుండా, పారిశుద్ధ్య సిబ్బందికి తడి,పొడి చెత్తను వేరు వేరుగా అందించాలన్నారు. కొన్ని దుఖాణాలను పరిశీలిస్తూ సింగిల్ యూజ్ నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తులను అమ్మినా, ఉపయోగించినా తిరునాలాలతో బాటు తగు చట్టబద్ద చర్యలు తీసుకుంటామని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్ తెలిపారు. కమిషనర్ వెంట హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, శానిటరీ సూపర్ వైజర్ సుమతి పాల్గొన్నారు.

రూ.5లక్షలు హాంఫట్..!

(మొదటి పేజీ తరువాయి) తనిఖీ చేయడంతో ఈ అక్రమం వెలుగులోకి వచ్చింది. దీంతో లక్ష్మణ్ కుమార్ కు వ్యవసాయశాఖ అధికారులు మెమో ఇచ్చారు. అయినా అతడు స్పందించక పోవడంతో వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టరుకు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ సొమ్ము వాడుకున్న లక్ష్మణ్ కుమార్ ను సస్పెన్షన్ వేటు వేయడానికి రంగం సిద్ధమైంది. అదేవిధంగా అతనిపై క్రిమినల్ కేసు పెట్టాలని అధికారులు నిర్ణయించారు. ఈ విషయమై శ్రీకాళహస్తి వ్యవసాయశాఖ ఏడీఏ రమేష్ రెడ్డిని వివరణ కోరగా బోనుపల్లెలో వీఏగా పని చేస్తున్న లక్ష్మణ్ కుమార్ నిధులు దుర్వినియోగం చేసిన మాట వాస్తవమేనని... అతనిపై శాఖాపరమైన చర్యలకు సిఫారసు చేశామన్నారు. కాగా శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలాల్లో కూడా ఇలాంటి వారు మరి కొందరు ఉన్నట్లు తెలిసింది. రైతులకు ఎరువులు విక్రయించిన తరువాత ఆ సొమ్ము మార్క్ ఫెడ్ ఖాతాలో జమ చేయకుండా తమ సొంత అవసరాలకు వాడుకుంటున్నారు. ఇలా వాడుకున్న వారు శ్రీకాళహస్తి మండలంలో కూడా రూ.2లక్షలకు పైగా మార్క్ ఫెడ్ కు చెల్లించాల్సి ఉంది. ఉన్నతాధికారులు విచారణ జరిపితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయి. రైతు భరోసా కేంద్రాల్లో ప్రభుత్వ నిధులు దుర్వినియోగం కాకుండా ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకోవాల్సి ఉంది.

ముక్కంటి సేవలో కనకదుర్గ ఆలయ మండలి అధ్యక్షులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామిని సోమవారం విజయవాడ కనకదుర్గ ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు కర్నాటి రాంబాబు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఈయనకు దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురు దక్షిణామూర్తి సన్ని ధిలో వేద పండితులు ఆశీర్వదించారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, ఆలయ ఏఈవో ధనపాల్ పాల్గొన్నారు.

రాహు-కేతు పూజల్లో రష్యా దేశస్థులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో నిర్వహించే రాహు-కేతు సర్పదోష నివారణ పూజల్లో సోమవారం సుమారు 30మంది రష్యా దేశస్థులు పాల్గొన్నారు. రూ.750 మండపంలో వీరు రాహు-కేతు పూజలు చేసుకున్నారు. అనంతరం వీరికి ఆలయ అధికారులు దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో వేద పండితులు ఆశీర్వచనం ఇచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు.

రామచంద్రాపురం తహసిల్దారుగా పి.ఉషారాణి

విశాలాంధ్ర- తిరుపతి రూరల్ : రామచంద్రపురం మండల రెవెన్యూ తహసిల్దారుగా పి ఉషారాణి సోమవారం ఉద్యోగ బాధ్యతలను స్వీకరించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు చేపట్టిన బదిలీలలో భాగంగా కడప జిల్లా నుండి ఆర్ సి పురానికి బదిలీపై వచ్చారు. రెవెన్యూ కార్యాలయ సిబ్బంది నూతన తహసిల్దార్ పి ఉషారాణిని దుశ్శాలువతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛాలతో అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఎన్నికల విధులలో అధికారులు సిబ్బంది నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. విధుల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ పునీతారాణి, మండల సర్వేయర్ హేమ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ జి కృష్ణమ్మ, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, వీఆర్వోలు సతీష్, ప్రసాద్, కంప్యూటర్ ఆపరేటర్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

నూతన పెన్షన్లు మంజూరు

విశాలాంధ్ర -సోమల : సోమల మండలం లోని కందూరు గ్రామ పంచాయితీ లో ఇదివరకు ఇస్తున్న పెన్షన్ లు కాకుండా కొత్తగా అర్హులైన వారికి ప్రభుత్వం మంజూరు చేసిన 14 మందికి సోమవారం గ్రామ సచివాలయంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు ఎం.పి.పి. ఈశ్వరయ్య ముఖ్య అతిథిగా పాల్గొని సర్పంచ్ మసూద్ భాష లబ్ధిదారులకు పెంచిన మూడు వేల రూ.లను అందజేశారు.ఈ క్రమంలో లబ్ధిదారులు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

పులిచెర్ల తహశీల్దార్‌గా వసంతలత

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు: -పులిచెర్ల మండల తహశీల్దార్ గా వసంతలత సోమవారం బాధ్యతలు చేపట్టారు .ఎన్నికల నేపథ్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి బదిలీపై పులిచెర్ల మండలానికి వచ్చారు. బాధ్యతలు చేపట్టిన అనంతరంరెవెన్యూ అధికారులు సిబ్బందితో సమావేశమయ్యారు .ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ అందరి సహకారంతో ప్రజా సమస్యల పరిష్కారానికికృషి చేస్తానన్నారు.

వాసవి హోమ్ ఫుడ్స్ ప్రారంభం

విశాలాంధ్ర -పలమనేరు : పట్టణంలో ని ఎన్.టీ. కాలనీ నందు మెప్మా ఆధ్వర్యంలో పట్టణ ప్రగతి యూనిట్ వారి వాసవి హోమ్ ఫుడ్స్ మునిసిపల్ చైర్ పర్సన్ చాముం డేశ్వరి సుధాకర్ శనివారం ప్రారంభించారు.ఈ వాసవి హోమ్ ఫుడ్స్ లో నాణ్యమైన మిర్చి మరియు మసాలా,అన్నిరకాల విటమిన్ ఫుడ్స్ పౌడర్ లు అందరికి అందుబాటులో లభించునని ప్రజలందరూ విచ్చేసి వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మండిసుధ,సి ఎం ఎం ఉమేష్ యాదవ్, సి ఓ లు గుల్షన్ అఫీ, మయూరి,జయంతి,ఆర్ పిలు మరియు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

టీటీడీకి ద్విచక్ర వాహనం విరాళం

విశాలాంధ్ర- తిరుమల కల్చరల్: తిరుమల శ్రీవారికి సోమవారం బిగాస్ సంస్థ ప్రతినిధులు విద్యుత్ ద్విచక్ర వాహనాన్ని విరాళంగా అందించారు. ఈ వాహనం ధర రూ.1.20 లక్షలు అని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ముందుగా ఆలయం వద్ద ఈ వాహనానికి పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వాహనం తాళాలను డెప్యూటీ ఈవో హరీంద్రనాథ్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల డిఐ జానకీరామ్ రెడ్డి, తిరుపతికి చెందిన గాయత్రి ఆటోమోటివ్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

జనసేన-టీడీపీ ఉమ్మడి అభ్యర్థిని ఆదరించండి

-వినుత కోటా

విశాలాంధ్ర-తొట్టంబేడు: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన-టీడీపీ ఉమ్మడి అభ్యర్థిని ఆశీర్వదించాలని జనసేన పార్టీ నియోజ కవర్గం ఇన్ ఛార్జి వినుత కోటా విజ్ఞప్తి చేశారు. తొట్టం బేడు మండలం రౌతుసూరమాల పంచాయతీలో సోమవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టీడీపీ-జనసేన ఉమ్మడి మినీ మేనిఫెస్టోను గురించి ప్రజలకు వివరించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టీడీపీ, జనసేన పార్టీ అభ్యర్థిని గెలిపిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల ఇంఛార్జి పేట చంద్రశేఖర్, జనసైనికులు హరి కృష్ణ, లక్ష్మీనారాయణ, రాకేష్, తేజ, శివ, దండి రాఘవయ్య, తోట గణేష్, కావలి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, ALTHAF HUSSAIN (Old Name), S/o. SHAIK MAHABOOB BASHA, R/o. Door No. 4-1972, Durga Nagar Colony, CTR Collectorate, Chittoor, Chittoor District - 517002, Andhra Pradesh, have changed my name to SHAIK MAHABOOB ALTHAF HUSSAIN. Hereafter my name is known as SHAIK MAHABOOB ALTHAF HUSSAIN.

న్యాయవాదుల రిలే నిరాహార దీక్షకు మద్దతు తెలిపిన టిడిపి ఇన్చార్జ్

విశాలాంధ్ర - పుంగనూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక చట్టం యాక్ట్ 27 తీసుకుని రావడం వల్ల రైతులందరికీ ఇబ్బంది కలుగుతుందని రైతులకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న న్యాయవాదుల సంఘాలు ముందుకు రావడం జరిగింది అందులో భాగంగా పుంగనూరులో గత మూడు నెలల కాలంగా న్యాయవాదులు రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరిగింది సోమవారం రోజున న్యాయవాదుల దీక్షకు టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి మద్దతు తెలపడం జరిగింది ఈ సందర్భంగా చల్లా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక చట్టాన్ని టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే రద్దు చేయడం జరుగుతుందని న్యాయవాదులకు రైతులకు టిడిపి పార్టీ అండగా ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో న్యాయవాదులు టిడిపి నేతలు పాల్గొన్నారు.

శ్రీ శేషాద్రిస్వామి ఆలయంలో ప్రతి నెల పౌర్ణమి వేడుకలు

విశాలాంధ్ర -బైరెడ్డిపల్లి : మండల కేంద్రం అయిన బైరెడ్డిపల్లి లోని బైరెడ్డి వంశీకుల నిర్వహణలో కొనసాగుతున్న పురాతన శ్రీ శేషాద్రిస్వామి ఆలయంలో ప్రతి నెల పౌర్ణమి కి బాల పౌర్ణమి వేడుకలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ధనంజయ గౌడ(డాన్) పేర్కొన్నారు. ఆరోజు శ్రీదేవి,భూదేవి,సమేత శేషాద్రిస్వామి మూలవర్లకు అభిషేకం, పూజలు, అన్నదాన కార్యక్రమం, ఉంజలి సేవ,సాంస్కృతిక కార్యక్రమాలు కొనసాగనున్నదని,కావున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొనిస్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు.

శ్రీకాళహస్తి తహసీల్దారుగా జనార్ధనరాజు బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-(శ్రీకాళహస్తి): శ్రీకాళహస్తి తహసీల్దారుగా కె.జనార్ధనరాజు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఇక్కడ తహసీల్దారుగా విధులు నిర్వహిస్తున్న ద్వారకనాథరెడ్డిని దేవదాయశాఖ తిరుపతి ఆర్ జేసీ కార్యాలయ ప్రత్యేక తహసీల్దారుగా బదిలీ చేసిన సంగతి తెలిసిందే. ఈయన స్థానంలో తిరుపతి కలెక్టరేట్ లో భూ విభాగంలో సూపరింటెండెంట్గా ఉంటూ డివ్యుటేషన్ పై శ్రీకాళహస్తి ఆర్డీవో కార్యాలయంలో పరిపాలన అధికారి (ఏవో)గా విధులు నిర్వహిస్తున్న జనార్ధనరాజును నియమించారు. జనార్ధనరాజు బాధ్యతలు తీసుకున్న సందర్భంగా మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇస్తానన్నారు. ఎన్నికలు సవ్యంగా జరగడానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. నూతన తహసీల్దారుగా బాధ్యతలు తీసుకున్న జనార్ధనరాజుకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని ఆశీర్వదించండి

- బొజ్జల రిషితా రెడ్డి

విశాలాంధ్ర -(శ్రీకాళహస్తి): రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన భర్త బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని ఆశీర్వదించాలని ఆయన సతీమణి బొజ్జల రిషితారెడ్డి కోరారు. 'బాబు ష్యూరిటీ... భవిష్యత్తుకు గ్యారంటీ' కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె శ్రీకాళహస్తి మండలం నారాయణపురం పంచాయతీ పరిధిలోని విశాలాక్షి నగర్, పెంకులపాడు, హరిజనవాడలో పర్యటించారు. స్థానికులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. బొజ్జల రిషితారెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీ ప్రకటించిన సూపర్ సిక్స్ మినీ మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు. ప్రజలు అభివృద్ధి చెందాలన్నా... ప్రశాంతంగా జీవించాలన్నా తెలుగుదేశం పార్టీని ఆదరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

ఏడు గంగమంబల ఆలయంలో పంచనామా

విశాలాంధ్ర-(శ్రీకాళహస్తి): శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయానికి అనుబంధంగా శ్రీకాళహస్తి పట్టణంలోని ముత్యాలమ్మగుడి వీధిలో గల ఏడుగంగల ఆలయంలో సోమవారం పంచనామా నిర్వహించారు. ఏడుగంగల ఆలయ పునర్నిర్మాణం కోసం ఇటీవల బాలాలయం ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఆలయ నిర్మాణ పనులు చేయడానికి అమ్మవారి మూల విరాట్ ను పక్కకు తీసి పంచనామా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, డిప్యూటీ ఈవో వెంకట సుబ్బయ్య, అసిస్టెంటు కమిషనరు మల్లిఖార్జునప్రసాద్, ధర్మకర్తలమండలిసభ్యులు,రెవిన్యూ,పోలీసుశాఖ అధికారులు పాల్గొన్నారు.

ఇంటింటా తెలుగుదేశానికి విశేష స్పందన

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణ పరిధిలోని ఎన్ ఎస్ పేట లో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి సోమవారం రోజున నిర్వహించిన ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమానికి అడుగడుగునా ప్రజలు ఘన స్వాగతం పలుకుతూ మహిళలు మంగళహారతులతో స్వాగతం పలకడంతో విశేష స్పందన ప్రజలు నుండి రావడం జరిగింది ఆయన ఇంటింటా తిరుగుతూ బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలను ప్రజలకు అందించడం జరిగింది రాబోయే ఎన్నికల్లో ప్రజలంతా తెలుగుదేశం పార్టీకి అండగా నిలవాలని కోరడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను పర్యటించిన ప్రాంతంలో అధిక మొత్తంలో ప్రజలు చింతకాయ కొట్టుకుంటూ జీవనం సాగిస్తున్నా రన్నారు అటువంటి వారికి చిన్న పరిశ్రమ తీసుకుని వచ్చి అభివృద్ధి చేయాల్సిన ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదన్నారు అంతేగాక వారిని ప్రోత్సహించే విధంగా రుణాలు సైతం ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడం జరిగిందన్నారు ప్రజలంతా తెలుగుదేశం పార్టీ కి అండగా నిలబడితే రాబోయే మా ప్రభుత్వంలో వారందరిని ఆదుకోవడం జరుగుతుందన్నారు కనుచూపుమేర వార్డులలో ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు గతంలో టిడిపి ప్రభుత్వం ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి ఎక్కడ చూసినా కనబడుతుంది అన్నారు బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పని చేసే టిడిపి పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు వైయస్సార్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి వారు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి అనేకమంది నిరుపేదలను రోడ్డున పడేయడం జరిగిందన్నారు ముఖ్యంగా యువత మత్తుపదార్థాల బారిన పడే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తీరు ఉందన్నారు ఇటువంటి ఉద్యోగాలు ఇవ్వకుండా పోవడంతో అనేక మంది వేరే ప్రాంతాలకు వలస వెళ్లి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారన్నారు రాష్ట్రానికి రాజధాని లేకుండా పాలన చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు ఉన్న పరిశ్రమలను తరిమివేసి ఏ ఒక్క పరిశ్రమను రాష్ట్రానికి తెచ్చిన పాపాన పోలేదన్నారు అన్ని విధాలుగా రాష్ట్రాన్ని వెనుకబాటు తనానికి తెచ్చిన వైయస్సార్ ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన అవసరం ఉందన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి రాష్ట్ర బీసీ కార్య నిర్వాహక కార్యదర్శి శ్రీకాంత్ రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షుడు ఆసూరి బాలాజీ రాయల్ రాజంపేట పార్లమెంటు తెలుగు యువత ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం రాజు పాలడుగు రెడ్డప్ప నాయుడు మైనార్టీ యువ నాయకులు సయ్యద్ సుహేల్ భాష నాయకులు సి.వి.రెడ్డి పోలీస్ గిరి వెంకట ముని కలీల్ అహ్మద్ రామయ్య సద్దాం హుస్సేన్ నూరుల్లా షామీర్ గంగాధర వెంకటరమణ సుబ్బన్న జనసేన నియోజవర్గ సమన్వయకర్త చిన్న రాయల్ పట్టణ అధ్యక్షులు నరేష్ రాయల్ రూరల్ అధ్యక్షులు విరుపాక్షి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నుంచి టీడీపీలోకి భారీ చేరికలు

విశాలాంధ్ర-(శ్రీకాళహస్తి): సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలో పెద్ద సంఖ్యలో చేరుతున్నారు. శ్రీకాళహస్తి, ఏర్పేడు మండలాల నుంచి సోమవారం 16 గ్రామాల నుంచి సుమారు 500మంది టీడీపీలో చేరారు. టీడీపీ నియో జకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి వీరికి పల్లంపేట కార్యాలయం వద్ద కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు. ఈంద్రపల్లి నుంచి తోట రామయ్య, ప్రసాద్, వీరాస్వామి, మున య్య, అంకయ్య, చెంచురత్నం, ముని రత్నం... వెలం పాడు నుంచి శ్రవణ్ కుమార్, హరికృష్ణ, శివ, చెంచుకృష్ణ... బ్రాహ్మ ణపల్లి, పావనపల్లి నుంచి చలపతి, ఈ.చలపతి, శ్రీనివా సులు, రవీంద్ర, చిరంజీవి, పెంచలయ్య, టి. పెంచలయ్య... కలవగుంట నుంచి వెంకట సుబ్బయ్య, వెంకటర మణ, మురగయ్య, చంద్రయ్య, పెంచలయ్య, రమణయ్య, వెంకట రత్నం, జయరా మయ్య, బాబు, భాస్కర్, పెంచల య్య... కుంటిపూడి నుంచి విజయ్ కుమార్, చెంచయ్య, చెంచురామయ్య, మధు, ఈశ్వ రయ్య, మల్లికార్జున, రత్నయ్య, ఉమాపతి... పోలి నుంచి భరత్, గుణశేఖర్, యశ్వంత్, మహేంద్ర, అశోక్... రాజుగుంట నుంచి రమేష్, మన్నవరం నుంచి రామయ్య, పోలయ్య, శంకరయ్య, పెంచ లయ్య, బి. పెంచలయ్య, వినాయక, చంటి...పంగూరు నుంచి మునిశేఖర్, సుబ్బారామి రెడ్డి, దిలీప్, మునికృష్ణారెడ్డి, భాస్కర్ రెడ్డి, దాము, వెంకట రత్నం, వెంకయ్య...పల్లం నుంచి చిన్నబ్బయ్య, మునిరెడ్డి, వెంకటేశ్వర్రావు, లక్ష్మయ్య, సురేష్, రంగయ్య, వెంకటసుబ్బయ్య... ఏర్పేడు మండలం అముదూరు నుంచి బండి వెంకటేష్, బండి రమణయ్య, బండి ప్రవీణ్, సత్య నారా యణ, బాలయ్య, సుబ్రహ్మణ్యం, పొట్ట య్య, గురురాజా, కేశవులు, మునిశేఖర్, రాజశేఖర్, సుబ్బయ్య, ఎర్రయ్య, రాజయ్య, రవి, ఎల్లయ్య, సింహాద్రి, ప్రసాద్, బాలాజీ, గురుసాయి, రాఘవేంద్ర, రమేష్, గురు రాజు, వెంకటసుబ్బయ్య, సుబ్బరా మయ్య, బాబు, తిరుపాల్, మునీంద్ర, మణి, హరికృష్ణ, నాగరాజు, కేశవ లు, ప్రవీణ్, మల్లికార్జున్, వెంకటరత్నం, సురేష్... రాజులపాళెం సర్పంచ్ సుభాష్ చంద్ర, ధనయ్య, సుబ్రహ్మణ్యం, వి. సుబ్రహ్మ ణ్యం, వేమాలయ్య, పవన్ కుమార్, జగదీష్, ముని శేఖర్, పోల య్య, సుధాకర్, విజయ్ కుమార్, లక్ష్మయ్య, రమణయ్య, మధు కేశవులు, వారి మిత్ర బృందం టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.

కలెక్టరును కలసిన యల్లంపాటి కోటేశ్వరబాబు

విశాలాంధ్ర-(శ్రీకాళహస్తి): తిరుపతి నూతన కలెక్టరు లక్ష్మీశను సోమవారం జాతీయ వినియో గదారుల హక్కుల కమిషను ఏపీ డిప్యూటీ ఛైర్మన్ యల్లంపాటి కోటేశ్వరబాబు మర్యాద పూర్వకంగా కలిశారు. కలెక్టరు లక్ష్మీశ కు పుష్పగుచ్ఛం అందచేసి శు భాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను చేస్తున్న సేవా కార్యక్రమాలు గురించి కలెక్టరు ఆరా తీశారు. వినియోగ దారు లకు అవగాహన... పేద విద్యార్థులను ఆదుకోవడం... వినియోగ దారులకు అన్యాయం జరిగినపుడు న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నట్లు కోటేశ్వరబాబు వివరించారు. ఇందుకు కలెక్టరు లక్ష్మీశ అభినం దించారు. ఎన్ సీఆర్ సీ సేవలు కొనసాగించాలని ఆయన సూచిం చారు. అందుకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

పల్లంపేటలో టీడీపీ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర-(శ్రీకాళహస్తి): శ్రీకాళహస్తి మండలం పల్లంపేటలో సోమవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభించారు. టీడీపీ నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఈ కార్యాల యం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ... పల్లంపేటలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభి చడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యాలయంలో క్లస్టర్, యూనిట్, బూత్ నాయకులు సమావేశమై పార్టీ కార్యక్రమాల గురించి చర్చించ వచ్చన్నారు. ఈ కార్యక్రమంలో తులసిరామి రెడ్డి, రంగినేని చెంచయ్య నాయుడు, సీనియర్ నాయకులు ఈశ్వర్ రెడ్డి, పాపిరెడ్డి, పొన్నారావు, రవీంద్రనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓగా కే.షాలేట్ బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : సార్వత్రిక ఎన్నికలలో భాగంగా అధికారుల బదిలీ ప్రక్రియలు సోమవారం బి ఎన్ కండ్రిగ ఎంపీడీఓ గా కే.షాలేట్ బాధ్యతలు చేపట్టారు. అమే తిరుపతి జిల్లా చిట్టమూరు మండల ఎంపీడీఓ గా విధులు నిర్వహించారు. ఎన్నికల నేపథ్యంలో బదిలీపై వచ్చారు, బి ఎన్ కండ్రిగ మండల ఎంపీడీఓ గా పనిచేసిన సాయి లహరి , చిట్టమూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బదిలీపై వెళ్లారు.

నిరుపేదల అందరికీ ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ :ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పేదలందరికీ ఇల్లు పథకం లో భాగంగా పట్టాల రిజిస్ట్రేషన్ రాష్ట్ర చరిత్ర లో మొట్ట మొదటి సారి సబ్ రిజిస్ట్రేషన్ పరిధిలో కాకుండా సచివాలయం పరిధిలోని వార్డు అడ్మిన్ మరియు ద్వారా జగనన్న ఇళ్ళ పట్టాల రిజిస్ట్రేషన్ ఎటువంటి ఫీజు లేకుండా లబ్ధిదారులకు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయడం దిగ్విజయంగా కొనసాగుచున్నది ఈ రిజిస్ట్రేషన్ల విషయమై కమిషనర్ కే ఎల్ వి రెడ్డి పుత్తూరువారు,కల్యాణపురం,ఎన్జీవో కాలనీ మరియు సత్య నారాయణకాలనీసచివాలయాలను పరిశీలించడం జరిగినది అలాగే నూతన పురపాలక సంఘం కార్యాలయం పెయింట్,వుడ్ వర్క్ ను మరియు ప్రధాన ద్వారం అమర్చే పనులను పరిశీలించడం జరిగినది. పెండింగ్ లో ఉన్న వర్కులన్నీ పూర్తిగా వేగవంతంగా చేయాలని పుత్తూరు కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు త్వర త్వరగా పూర్తి చేస్తామని సచివాలయం అధికారులు సిబ్బందులు తెలిపారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

తొట్టంబేడు మండల సర్వేయరుగా దేవానంద్

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండల సర్వేయరుగా బి.దేవానంద్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ మండల సర్వేయరుగా పని చేస్తున్న రవిశేఖర్ పదోన్నతిపై సుమారు నాలుగు నెలల కిందట వెళ్లారు. అప్పటి నుంచి ఇక్కడ ఈ పోస్టు ఖాళీగా ఉంది. ఈ నేపథ్యంలో పూర్తి స్థాయి మండల సర్వేయరుగా దేవానంద్ ను అధికారులు నియమించారు. ఆయన ఇంతవరకు తిరుపతి డీఎస్ ఎల్ వో లో పని చేసేవారు.

భూతాపాన్ని తగ్గిద్దాం

విశాలాంధ్ర - పలమనేరు: ప్రభుత్వ ఉన్నత పాఠశాల పలమనేరు లో జరుగు గణితము మరియు సైన్స్ సిములేషన్ ట్రైనింగ్ కు గుర్తుగా పలమనేరు పలమనేరు ప్రకృతి కన్వీనర్ మల్లి చెట్ల దేవేంద్ర మండల విద్యాశాఖ అధికారి బాల సుందరం గారు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పలమనేరు, గంగవరం , పెద్దపంజాణి ,చౌడేపల్లి పుంగనూరు, సదుం మరియు సోమల మండలాల నుండి వచ్చిన జీవశాస్త్ర ఉపాధ్యాయుల సమక్షంలో ప్రభుత్వ పాఠశాల ఆవరణలో రావి మొక్క నాటడం జరిగింది ఈ కార్యక్రమంలో మల్లి చెట్ల దేవేంద్ర మరియు మోహన్ రిసోర్స్ పర్సన్స్ గా వ్యవహరించడం జరిగింది.

స్వచ్ఛభారత్ కార్మికులకు పెండింగ్ జీతాలు ఇవ్వాలి

ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు చిన్నరాజు ధర్నా

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ :నారాయణ వనం మండలంలో పనిచేస్తున్న స్వచ్ఛభారత్ పంచాయతీ కార్మికులకు 24 నెలల పెండింగ్ జీతాలను వెంటనే ఇవ్వాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది ఈ ధర్నాను ఉద్దేశించి ఏఐటీయూసీ నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు ఆంబాకం చిన్ని రాజ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు పారిశుద్ధ్యం ఆరోగ్యం పరిరక్షించాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛభారత్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకంలో పని చేస్తున్న స్వచ్ఛ భారత్ పంచాయతీ కార్మికులకు 24 నెలల జీతాలు ఇవ్వకుండా ప్రభుత్వ అధికారులు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఒకపక్క పంచాయతీ రాష్ట్ర కమిషనర్ జిల్లా డిపిఓలు 15వ ఆర్థిక సంఘం నిధులలో పంచాయతీలో స్వచ్ఛభారత్ కార్మికులకు జీతాలు ఇవ్వాలని ఆదేశించడం జరిగింది మీరు వెళ్లి కలవండని చెబుతున్న క్షేత్రస్థాయిలో అది అమలు కావడం లేదని చిన్నిరాజు ఆవేదన వ్యక్తం చేశారు 24 నెలలు జీతాలు ఇవ్వాల్సి ఉంటే ఒక నెలకి ఇస్తామని పంచాయతీ కార్మికులు చెప్పడం విడ్డూరమని కనీసం 10 నెలల జీతాలు అయినా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు స్వచ్ఛభారత్ కార్మికులకు అరువేల నుండి పదివేల రూపాయలు పెంచుతూ జీవో 680 విడుదల చేసి సంవత్సరాలు గడుస్తున్న అమలుకు నోసుకోలేదని కార్మికులకు పని భద్రత ఈఎస్ఐ పిఎఫ్ సర్కిల్ కల్పించాలని కార్మికులపై రాజకీయ వేదింపులు మానుకోవాలని సమాన పనికి సమాన వేతనం 26,000 ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు చెప్పిన అమలు చేయడం లేదని కార్మికులకు మాస్కులు బ్లౌజులు శానిటరైజర్స్ మరియు యూనిఫామ్ ఇవ్వాలని ప్రతి కార్మికులకు గుర్తింపు కార్డు ఇవ్వాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ కార్మికుల సంఘం ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు గ్రీన్ అంబాసిటీ అన్న దొరై ముని చంద్ర దాసు చెంగయ్య నాయకులు సుభాష్ విజయన్ ముని చంద్ర ఆనందన్ జయరామయ్య తదితరులు పాల్గొన్నారు.

విహెచ్‌పి మండల కమిటీ అధ్యక్షులుగా తపసి మురళిరెడ్డి

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరిలో జరిగిన సమావేశం లో కొత్తగా వీహెచ్‌పీ మరియు బజరంగ్ధల్ బద్యతలు తీసుకున్నా. హిందూ బందువులు. విశ్వహిందూ పరిషత్ చంద్రగిరి మండల కమిటీ అధ్యక్షులుగా తొండవాడకు చెందిన తపసి మురళి రెడ్డిని నియమించారు. చంద్రగిరిలో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో చంద్రగిరి పాకాల చిన్నకోటి బిల్లు మండల కమిటీలను నియమించారు. జిల్లా కమిటీ అధ్యక్షులు డాక్టర్ భరణి కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. జిల్లా కమిటీ సమావేశానికి ప్రాంత సేవా ప్రముఖ్ డాక్టర్ రామ్మూర్తి ముఖ్య అతిథిగా విచ్చేశారు . ఈ సందర్భంగా డాక్టర్ రామ్మూర్తి మాట్లాడుతూ హిందూ సమాజాన్ని కాపాడాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని చెప్పారు. విశ్వ హిందూ పరిస్థితులు నూతనంగా బాధ్యతలు తీసుకున్న వారు సమర్థవంతంగా పనిచేయాలని కోరారు. మానవత్వాన్ని భారత అభ్యుదయాన్ని చిరస్మనియంగా ఉన్నటు వంటి మన హిందుత్వంపై మాత్రమే మనం చిన్న పిల్లల నుంచి మన హిందూత్వని భారతమాత అభివృద్ధి దిశగా తీసుకువెళ్లాలని సూచిం చారు, పరమతలపై మమకారం వద్దని ఆయన చెప్పారు. ఈ సమావే శంలో జిల్లా సహ కార్యదర్శి రమాదేవి , జిల్లా ఉపాధ్యక్షులు పట్టాభిరెడ్డి, చంద్రగిరి ప్రఖండ అధ్యక్షులు జగదీష్, కార్యదర్శి జయ చంద్ర, ఉపా ధ్యక్షురాలు విశాలాక్ష్మి, చంద్రగిరి మండలంలో నూతనంగా ఎన్నుకోబడ్డ ఖండమండలకమిటీఉపఖండ,బజరంగ్దళ్ కమిటీలు సభ్యులు పాల్గొన్నారు.

నారాయణవనం తాసిల్దార్‌గా శంకర్రావు బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర -పుత్తూరు టౌన్: నారాయణ వనం తహసిల్దారుగా శంకర్ రావు సోమ వారం మధ్యాహ్నం బాధ్యతలు స్వీకరించారు కడప జిల్లా వల్లూరు నుంచి ఎన్నికలో బదిలీల్లో ఇక్కడు వచ్చారు ఇక్కడ పనిచేసిన నారాయణవనం తాసిల్దారు ప్రమీల కడప కలెక్టరేట్‌కి బదిలీపై వెళ్లారు ఎన్నికలు సజీవుగా జరగడానికి రాజకీయ నాయకులు అధికారులు ప్రజలు సహకరించాలని కోరారు తాసిల్దార్ హరికృష్ణ నుంచి బాధితులను తీసుకున్నారు.

వైసీపీలో బుజ్జగింపుల పర్వం

అసమ్మతి నేతలకు 'నజరానా' - గెలుపే లక్ష్యంగా ప్రణాళిక

విశాలాంధ్ర-తొట్టంబేడు : శ్రీకాళహస్తి వైసీపీలో బుజ్జగింపుల పర్వం మొదలైంది. అసమ్మతి నేతలకు 'నజరానా' ప్రకటిస్తున్నారు. ప్రతిపక్షంలో అసంతృప్తులుగా ఉన్న వారినీ ఏదో ఒకరకంగా తమవైపు తిప్పుకోవడానికి ప్రయత్నాలు మొదలయ్యాయి. సార్వత్రిక ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని వైసీపీ నేతలు ప్రణాళిక రచిస్తున్నారు. అయితే క్షేత్రస్థాయిలో అసమ్మతి నేతలు వేస్తున్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేని స్థితిలో నేతలు ఉన్నారు. 2019ఎన్నికల్లో గెలిపించిన తరువాత తమకు ఏం చేశారని...? ఇపుడు మళ్లీ గెలిపిస్తే మళ్లీ అలాగే చేస్తారు కదా అని నాయకులు నిలదీస్తున్నారు. ఇకపై అలా జరగనివ్వమని... భవష్యత్తులో మంచి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇస్తున్నారు. అయినా చాలా మంది ద్వితీయ శ్రేణి నేతలు ఆ హామీలు నమ్మడం లేదు. శ్రీకాళహస్తి నుంచి వైసీపీ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి పోటీ చేయడం ఖాయమైనట్లే. వైసీపీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితో బియ్యపు మధుసూదనరెడ్డికి ఉన్న సాన్నిహిత్యంతో వరుసగా మూడవ సారి శ్రీకాళహస్తి నుంచి పోటీ చేయడానికి అవకాశం కల్పిస్తున్నారు. అయితే 2019ఎన్నికల్లో గెలిచిన తరువాత బియ్యపు మధుసూదనరెడ్డి చాలా మంది నాయకులను దూరం చేసుకున్నారు. శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు, రేణిగుంట నాలుగు మండలాల్లో పలువురు కీలక నేతలు అసంతృప్తిలో ఉన్నారు. ఇందుకు కారణం ఈ ఐదేళ్ల కాలంలో వారికి రాజకీయంగా ప్రాధాన్యత ఇవ్వక పోవడం. అధికారం మొత్తం తమ కుటుంబ సభ్యులకే కేంద్రీకృతం చేసుకోవడం. మండలాలకు అధ్యక్షులు ఉన్నప్పటికీ వారికి అధికారాలు లేక పోవడం. రేణిగుంట, తొట్టంబేడు మండలాలు ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి కుమార్తె బియ్యపు పవిత్రారెడ్డికి... ఏర్పేడు తన సమీప బంధువు కిషోర్ రెడ్డికి అప్పగించారు. శ్రీకాళహస్తికి అధ్యక్షులు ఉన్నప్పటికీ 'పవర్' మాత్రం తన నమ్మిన బంట్లుకు అప్పగించారు. ఇలా చేయడం వలన మండలాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు కేవలం దిష్టి బొమ్మల్లా మారారు. అధికారం వికేంద్రీకరణ చేయక పోవడం నాయకుల్లో తీవ్ర అసంతృప్తికి కారణమైంది. కష్టకాలంలో పార్టీని ఆదుకున్న నాయకులను మరచి... కేవలం కొద్ది మందికి మాత్రమే ఆర్థికంగా బలపడటానికి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి సహకరించారనే విమర్శ బలంగా ఉంది. ఈ విధానాలే బియ్యపు మధుకు ఈ ఎన్నికల్లో ప్రతికూలంగా మారాయి. అందుకే ఈ సమస్యల నుంచి గట్టెక్కడానికి బియ్యపు మధు తనకు ఉన్న అన్ని మార్గాల ద్వారా అసమ్మతి నేతలను బుజ్జగించడానికి ప్రయ త్నాలు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగానే శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన ఓ కీలక నేతకు ఆప్కో ఛైర్మన్ పదవి ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఇందుకు సంబంధించి ముఖ్య మంత్రి జగన్ కార్యదర్శి ధనుంజయలురెడ్డి నుంచి లేఖ కూడా ఇప్పించారు. సాంకేతిక కారణాలతో అది ఆచరణకు నోచుకోలేదు. ఇపుడు అదే నేతకు ఏపీఐఐసీ లేదా ఆర్టీసీ కార్పోరేషన్ లో కీలక పదవి ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. అది ఎంత వరకు సఫలమవుతుందో చూడాలి. ఈ నెల చివరన లేదా మార్చి మొదటి వారంలో ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చే అవకాశం ఉన్నందున తన కల నెరవేరు తుందో...లేదోనని ఈ నేత తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఇక శ్రీకాళహస్తి మండలానికి చెందిన ఓ బీసీ నేత ఇంతకాలం చాలా అసంతృప్తితో ఉండేవారు. గతంలో ఆయన వైసీపీ కోసం రూ.కోట్లు ఖర్చు చేశారు. అయినా ఆయనకు ఐదేళ్ల కాలంలో ఎలాంటి పదవి ఇవ్వలేదు. ఎన్నికల సమయంలో ఆయన్ను బుజ్జగించారు. వచ్చే ఎన్నికల్లో తన విజయానికి సహకరిస్తే మంచి నామినేటెడ్ పదవి ఇస్తానని హామీ ఇచ్చారు. వారి సామాజిక వర్గానికి కూడా మంచి ప్రాధాన్యత ఇస్తానని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే మాట మీద గౌరవంతో ఆయన ఇపుడు బీసీలను ఏకం చేసే పనిలో పడ్డారు. ఈ నెల 11వ తేదీన శ్రీకాళహస్తిలో తమ సామాజిక వర్గ సభను పెద్ద ఎత్తున నిర్వహించాలని నిర్ణయించాడు. అయితే ఈ నేత క్షేత్ర స్థాయిలో తిరిగేటపుడు తమ కులం వారు అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేక పోతున్నాడు. అయినా వారికి ఏదో ఒక విధంగా సంతృప్తి పరచడానికి కృషి చేస్తున్నాడు. ఈయన కల ఎంత వరకు నెరవేరుతుందో వేచి చూడాలి. ఇక శ్రీకాళహస్తి మండలంలోనే ఓ దళిత నేతను తిరుపతిలో ఎంపీ కార్యాలయానికి పిలిపించి బుజ్జగించడానికి ఓ నేత యత్నించారు. అయితే ఆయన తనక అన్యాయం గురించి అక్కడ ప్రస్తావించాడు. తనకు రావాల్సిన సుమారు రూ.కోటి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి కారణంగా ఆగి పోయిందని... ఆ సొమ్ము ఇప్పిస్తే తరువాత మాట్లాడుదామని చెప్పి అక్కడ నుంచి బయటకు వచ్చేశారు. దీంతో అక్కడ ఉన్న నేతలు షాక్ కు గురయ్యారు. ఇక శ్రీకాళహస్తి మండలంలోనే ఇద్దరు నేతలకు పదవులు ఇచ్చి... వారికి పవర్ లేకుండా చేయడంతో వారు ఇద్దరూ తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. వీరిని బుజ్జగించడానికి యత్నించారు. అయినా వారు సంతృప్తి చెందలేదని తెలిసింది. ఇందులో ఓ నేత తెలుగుదేశం పార్టీ



నేతలతో టచ్ లో ఉన్నట్లు సమాచారం. ఇక రేణిగుంట మండలంలో ఓ అసంతృప్తి నేతను బుజ్జగించడానికి వెళ్లగా... పార్టీ కోసం పని చేసి అప్పుల పాలయ్యాయని వాపోయాడు. ఆ అప్పు అంత తాను తీరుస్తానని... ఇకపై ఎన్నికల ప్రచారంలో పాల్గొని తన విజయానికి కృషి చేయాలని ఎమ్మెల్యే కోరడంతో అన్యమనస్కంగానే ఆయన అంగీకరించినట్లు తెలిసింది. రేణిగుంట మండలంలోనే వైసీపీలో కీలకంగా వ్యవహరించే ఇద్దరు అసంతృప్త నేతలను బుజ్జగించడానికి యత్నించగా వారు ససేమిరా అన్నట్లు తెలిసింది. ఈ ఇద్దరు నేతలు దూరమైతే రేణిగుంటలో వైసీపీకి ఎదురు దెబ్బ తగిలే అవకాశాలు చాలా మెండుగా ఉన్నాయి. ఇక తొట్టంబేడు మండలంలో కూడా అసమ్మతి నేతలను బుజ్జగించడానికి ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి. అసం తృప్తిగా ఉన్న ఓ యువనేతతో చర్చించడానికి ఎమ్మెల్యే ఇటీవల రాయబారం పంపారు. అయితే ఆయన వెంటనే వెళ్లకుండా తనకు కొంత సమయం కావాలని కోరినట్లు తెలిసింది. ఇక ఇదే మండలంలో చాలా మంది ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకులు చేసిన పనులకు బిల్లులు రాక... వారి మాట చెల్లు బాటు కాక తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఇలాంటి వారికి శ్రీకాళహస్తి పట్టణ శివారులోని రాజీవ్ నగర్‌లో ప్లాట్లు ఆఫర్ చేస్తున్నారు. రెవిన్యూలో వీరికి ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించమని అధికారులను ఆదేశిస్తూ అసమ్మతి సెగ లేకుండా చేసుకోవడానికి యత్నిస్తున్నారు. ఈ మండలంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి సతీమణి శ్రీవాణి రెడ్డి ఎన్నికల ప్రచారం మొదలు పెట్టింది. అసమ్మతి నేతలను బుజ్జగించి తన ప్రచారంలో పాల్గొనే విధంగా ఈమె కూడా కృషి చేస్తోంది. ఇక ఏర్పేడు మండలంలో ఓ నేత కారణంగా వైసీపీ వర్గాల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఈయన కారణంగా అక్కడ ఏ నాయకులు కానీ... కార్యకర్తలు కానీ ఎదగలేక పోయారు. ఈ మండలంలో 2014, 2019 ఎన్నికల్లో వైసీపీకి బాగా మెజార్టీ వచ్చినందున దానిని ఎలా నిలుపుకోవాలని ఎమ్మెల్యే బియ్యపు మధు ప్రయత్నాలు చేస్తున్నారు. అందుకే ఆ మండలంలో తన కుమార్తె బియ్యపు పవిత్రారెడ్డిని ఎన్నికల ప్రచారంలోకి దింపారు. బియ్యపు మధు తనకు ఉన్న అన్ని మార్గాల ద్వారా వచ్చే ఎన్నికల్లో మళ్లీ ఎమ్మెల్యేగా విజయం సాధించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. తాను చేసిన అభివృద్ధి, మంచి పనులు తనను మరోసారి గెలిపిస్తాయని బియ్యపు మధుసూదనరెడ్డి ధీమాగా ఉన్నారు. ఆయన కల నెరవేరుతుందో లేదో వేచి చూడాలి.

పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని కొనసాగించాలి

విశాలాంధ్ర -చిత్తూరు: భారత ప్రధాని నరేంద్ర మోదీ చేతి వృత్తులు వారి వృత్తి నైపుణ్యత మరింత మెరుగు పరచడానికి, ఆర్థికంగా ఉపయోగపడేలా దేశ వ్యాప్తంగా పి.యం.విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రారంభించార ని.దీని ద్వారా శిక్షణ కల్పించి తక్కువ వడ్డీతో నేరుగా లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయబడుతుంది. కాని మన రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసేలా నేటికి పూర్తిగా దానిపై దృష్టి సారించిన పోవడన్ని భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా తీవ్రంగా ఖండిస్తూ,వెంటనే అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని సోమవారం జిల్లా కలెక్టర్ షన్మోహన్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి,ఓబీసీ జిల్లా ఇన్చార్జి అట్లూరి శ్రీనివాసులు, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇ.సుధాకర్, సెంట్రల్ మండల అధ్యక్షులు షణ్ముగం,ఓబీసీ నాయకులు ఆనంద్. తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దారు జనార్ధనరాజుకు సన్మానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి నూతన తహసీల్దారుగా బాధ్యతలు చేపట్టిన జనార్ధనరాజును సోమవారం కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఆయనుకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో తమవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు రూప్ చంద్, సీనియర్ అసిస్టెంటు నల్లయ్య, సర్వేయరు హరి, ఆర్ ఐలు దివాకర్, భాస్కర్, సీనియర్ అసిస్టెంటు మునిరాజమ్మ, జూనియర్ అసిస్టెంటు కుప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు నిత్యావసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : స్థానిక త్యాగరాజువీధి లోని శ్రీ కళ్యాణ వీరభద్ర స్వామి దేవస్థానంలో రెడ్ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం ఇన్నర్ వీల్, ఆంధ్ర మహిళా మండలిల సహకారంతో 37 మంది పేద వికలాంగులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా ఆంధ్ర మహిళ మండలి గౌరవాధ్యక్షురాలు డాక్టర్ రోహిణి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి దాతగా లక్ష్మీ దంత వైద్యశాల వైద్యులు విజయలక్ష్మి, కొమళ్లపూడి రమ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు విష్ణు వందన, స్నేహలత, రెడ్ సంస్థ సభ్యులు జానా సుధీర్, మెదురు శ్రీనివాస ఆచారి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీకి మాజీ ఎమ్మెల్యే రాజీనామా

విశాలాంధ్ర -చిత్తూరు: వైసీపీ పార్టీ కి ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు వేపంజేరి మాజీ ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. సోమవారం చిత్తూరు ప్రెస్‌క్లబ్ నందు ఏర్పాటుచేసిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడారు. వైసీపీ పార్టీల్లో దళితుల కు గౌరవం లేదన్నారు. జిల్లా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దళితల వర్గాలను అణిచివేసే ప్రయత్నం చేస్తున్నట్లు పేర్కొన్నారు.గడిచిన 12 సంవత్సరాలుగా పార్టీలో కొనసాగుతున్న తనకు ముఖ్యమంత్రి జగన్ కనీసం ఒకసారి కూడా అపాయింట్మెంట్ కూడా ఇవ్వలేదని వాపోయారు. జిల్లాలో దళితుల పట్ల అణిచివేత ధోరణిలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధిపత్యం పోరు కొనసాగుతోందన్నారు. జిల్లాకు చెందిన దళిత ఎమ్మెల్యేలకు మాత్రమే టికెట్లు లేకుండా చేశారన్నారు. రామచంద్రారెడ్డి తీరుని సాక్షాత్తు వైసీపీ ఎమ్మెల్యే ఆదిమూలం మాటల్లోనే ఇటీవల విన్నామన్నారు. బడుగు బలహీన వర్గాలను బానిసలుగా చూస్తున్న ఈ పార్టీలో తాను ఇమడలేక పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. మంగళవారం నాడు గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో జరగబోయే రా కదలిరా కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు సమక్షంలో టిడిపి పార్టీలో చేరబోతున్న ఆర్ గాంధీ ప్రకటించారు.

ధర్మ యుద్ధానికి సిద్ధం: మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ

విశాలాంధ్ర - తిరుపతి : రానున్న 20 24 ఎలక్షన్ లో డబ్బు , మద్యం పంచకుండా న్యాయమైన ధర్మ యుద్ధం చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని టిడిపి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ తెలియజేశారు.తిరుపతి ప్రెస్క్లబ్లో సోమవారం మీడియా ముందు ఆమె మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా వైసిపి పాలనలో ధర్మం పక్కదారి పట్టిందని ఆరోపించారు.తిరిగి రాష్ట్రం బాగుపడాలంటే నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ల పాలనుతోనే సాధ్యమవుతుందనిటిడిపి , జనసేన ల అభ్యర్థులను ఓటర్లు గెలిపించుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.తిరుపతిలో రాచరిక హుకుం తో తండ్రి కొడుకులు రాజ్య మేలుతున్నారని దుయ్యబట్టారు.తిరుమల తిరుపతి దేవస్థానం లో చైర్మన్ హోదాలో ఇష్టారాజ్యంగా దోచేస్తున్నారన్నారు.. తన భర్త వెంకటరమణ 1982 నుండి ప్రజా జీవితంలో ఉంటూ మున్సిపల్ వైస్ చైర్మన్ గా, ఎమ్మెల్యేగా ప్రజల మన్ననలు పొందుతున్నారని.ఆయన తదనంతరం తిరుపతి ప్రజలు తనను ఆదరిస్తున్నారని గతాన్ని గుర్తు చేశారు.ప్రజా సర్వేలో తాను ఎమ్మెల్యేగా 2024 లో గెలుపు సాధిస్తానని తెలియజేయడం, ప్రజలకు తనపై ఉన్న నమ్మకమని స్థానిక ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. టిడిపి, జనసేన పార్టీల అభ్యర్థులను గెలిపించుకునే కోణంలో తాము పనిచేస్తామని తెలియజేశారు. ఈ విలేకరుల సమావేశంలో తెలుగుదేశం నాయకులు ఆర్సి మునికృష్ణ, పుష్పవతి , బుల్లెట్ రమణ, మునిశేఖర్ ఓట్ల సురేందర్ నాయుడు , దంపురి భాస్కర్ , మహేష్, కరాటే చంద్ర , ఆముదాల తులసీదాస్ తదితరులు పాల్గొన్నారు.

కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వహించాలి

: జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్

విశాలాంధ్ర - తిరుపతి : రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల విధులు కేటాయించబడిన వివిధ శాఖల నోడల్ అధికారులు తమకు కేటాయించిన ఎన్నికల విధులను బాధ్యతగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి పెంచల్ కిషోర్ ఆదేశించారు.సోమవారం మధ్యాహ్నం జిల్లా రెవెన్యూ అధికారి చాంబర్లో ఎన్నికల ప్రక్రియపై డిఆర్ఓ సంబంధిత ఎన్నికల విధులు కేటాయించబడిన నోడల్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ.. ఎన్నికల విధులు ఎంతో కీలకమైనవి అని, ఏ చిన్న పొరపాటు జరగకుండా అన్ని జాగ్రత్తలతో ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలని తెలిపారు. ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించిన అంశాలపై నోడల్ అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. నోడల్ అధికారులు ఎప్పటికప్పుడు తమకు కేటాయించిన విధులపై ప్రత్యేక దృష్టి పెట్టి ఎన్నికలు సజావుగా జరిగేలా వారి విధులను నిర్వర్తించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎలక్షన్ విధులు కేటాయించబడిన జిల్లా నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వ పాలనలో రాష్ట్రాభివృద్ధి

చెవిరెడ్డి ధ్యానేష్ రెడ్డి

విశాలాంధ్ర- తిరుపతి రూరల్ : ఆంధ్రరాష్ట్రం అభివృద్ధి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పాలనలో సాధ్యమని చెవిరెడ్డి ధ్యానేష్ రెడ్డి అన్నారు సోమవారం మండలంలోని వెంకట్రామాపురం, కట్టకింద వెంకటాపురం గ్రామాల్లో పల్లెబాట కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరిస్తూ సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు మళ్ళీ రాజన్న పాలన రావాలంటే జగనన్నను ముఖ్యమంత్రిగా తమ అన్నయ్య చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు రాబోవు సార్వత్రిక ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ నల్లందుల సుధాకర్ రెడ్డి జెడ్పీటీసీ సభ్యులు వల్లేటి డిల్లీ భానుకుమార్ రెడ్డి, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సింగిల్ విండో చైర్మన్ యెద్దుల చంద్రశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ముచ్చేలి భాస్కర్ రెడ్డి, తిరుచానూరు వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ టి గిరిధర్ రెడ్డి , ఎంపిటిసి ఎద్దుల రాజేష్, జ్యోతి , జానకి రామయ్య, నెల్లేపల్లి వెంకటేష్, ఎస్ ఎస్ కోటి యాదవ్, భాస్కర్ రాయలు, ప్రతాప్ యాదవ్ , యశ్వంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తులను

ఆస్పత్రిలో చేరిస్తే పారితోషికం:ఆర్డీవో

విశాలాంధ్ర - గూడూరు : రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులను గుర్తించి సకాలంలో ఆసుపత్రుల్లో చేర్పిస్తే కేంద్ర ప్రభుత్వం 5వేల రూపాయల నగదు ప్రోత్సాహకం అందిస్తుందని ఆర్డీఓ ఆదినారాయణ తెలిపారు. సోమవారం గూడూరులోని ప్రాంతీయ ఆసుపత్రిలో రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ఆటో డ్రైవర్లకు అవగాహన కలిగించారు.రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా పట్టణంలోని ప్రాంతీయ ఆసుపత్రిలో ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు మొదటి గంట ఎంతో ముఖ్యమన్నారు. ప్రమాదం సంభవించిన వెంటనే క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తే ప్రాణాలు కాపాడవచ్చన్నారు.సాయం చేసిన వారికి కేంద్ర ప్రభుత్వం ఐదు వేల రూపాయలు అందిస్తుందని, ప్రమాదాల నివారణకు నిబంధనలు పాటించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐ సునీల్, పట్టణ సీఐ పాపారావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పరీనా బేగం, ఆర్డీఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెద్దపీట వేసే వారికే మా మద్దతు: బీసీ సంక్షేమ సంఘం

విశాలాంధ్ర - తిరుపతి : మేం ఎంతో మాకు అంత అంటూ బీసీల కు పెద్దపీట వేసే పార్టీకి మా మద్దతు ఉంటుందని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు గౌడ్ వెల్లడించారు. తిరుపతి ప్రెస్ క్లబ్లో సోమవారం మీడియా ముందు నూతన నగర అధ్యక్షుడిగా శ్రీనివాసులును,ఉపాధ్యక్షుడిగా మహేష్ లకు పదవి బాధ్యతలను అప్పచెప్పి అనంతరం నాగరాజు మాట్లాడుతూ తమ సంఘం బలోపేతానికి సభ్యులంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అని రాజకీయ పార్టీలు బీసీలను వాడుకొని వారి పబ్బం గడుపుకుంటున్నారని ఎద్దేవా చేశారు..తమ నాయకుడు కేసన శంకర్రావు ఆధ్వర్యంలో తామంతా ముందుకు వెళ్తామనిఈ సందర్భంగా తెలియజేశారు. ఈ విలేకరుల సమావేశంలో సోమశేఖర్, క్రాంతి కుమార్, మధు, కిరణ్, తేజ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవకు ముందు ఉంటా:విజయానంద రెడ్డి

విశాలాంధ్ర -చిత్తూరు: ప్రజా సేవ చేయడానికి తను ఎప్పుడు ముందు ఉంటానని ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ చిత్తూరు నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త విజయ నంద రెడ్డి తెలిపారు. సోమవారం అయిన చిత్తూరు నగరంలోని కట్టమంచిలో ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారని చెప్పారు. ఆయన బాటలోనే తాను పయనిస్తూ ప్రజలకు సేవ చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. దీని దృష్టిలో ఉంచుకొని రానున్న ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలకు విన్నవించారు. ఈ ప్రచార కార్యక్రమంలో పలువురు వైసిపి నేతలు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీసిటీలో కేంద్ర పర్యావరణ అటవీ శాఖ ఉన్నతాధికారుల బృందం

విశాలాంధ్ర–సత్యవేడు: చెన్నైలోని పర్యావరణ అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ ప్రాంతీయ కార్యాలయానికి చెందిన డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్ డాక్టర్ వి. జార్జ్ జెన్నర్, ఐఎఫ్ఎస్, శ్రీసిటీని సోమవారం సందర్శించారు.ఈ పర్యటనలో యువరాజ్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్ చెన్నై బాలాజీ ఐఎఫ్ఎస్ అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్ ఇంటిగ్రేటెడ్ రీజనల్ ఆఫీస్ విజయవాడ మరియు రామాయపట్నం పోర్ట్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రతాప్ రెడ్డి కూడా పాల్గొన్నారు.శ్రీసిటీ వ్యవస్థాపక మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి వారికి ఘనస్వాగతం పలికి బిజినెస్ సిటీ యొక్క ముఖ్య అంశాలను వారికి వివరించారు.పారిశ్రామిక పార్క్ యొక్క కర్బన్ సున్నత స్థితిని అందుకోవడానికి అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరిస్తూ పారిశ్రామిక వృద్ధి మరియు సుస్థిరత మధ్య సంపూర్ణ సమన్వయంతో ప్రపంచ స్థాయి వ్యాపార కేంద్రాన్ని నిర్మించడమే మా లక్ష్యం అని ఆయన చెప్పారు.శ్రీసిటీలో ప్రకృతికి ఇస్తున్న ప్రాధాన్యతను పేర్కొంటూ స్వచ్ఛమైన వాతావరణంలో పరిశ్రమలు మరియు జీవావరణం మధ్య సామరస్య సమ్మేళనాన్ని డాక్టర్ జార్జ్ జెన్నర్ ప్రశంసించారు.డాక్టర్ సన్నారెడ్డి కృషిని కొనియాడుతూ చెన్నైకి అత్యంత సమీపంలో ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో ఇంత చక్కటి ప్రణాళికతో కూడిన నగరాన్ని చూడటం ఆశ్చర్యంగా ఉందని అన్నారు. ఇంత చక్కని, పరిశుభ్రమైన, పచ్చని ఆహ్లాదకరమైన వాతావరణంలో, దేశ, విదేశాలకు చెందిన వివిధ పరిశ్రమలకు అవసరమైన అన్ని సదుపాయాలను ఏర్పరచి, వేలాది మంది స్థానిక ప్రజలకు శ్రీసిటీ జీవనోపాధిని కల్పించటం ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉందని ఆయన వ్యాఖ్యానించారు.వారందరూ వివిధ ప్రదేశాలలో పర్యటించి, ఇసుజు మోటార్స్ ఉత్పత్తి యూనిట్‌ను సందర్శించారు. శ్రీసిటీ యొక్క మౌలిక సదుపాయాలు మరియు పర్యావరణ అనుకూల వాతావరణం పట్ల ఆకర్షితులైన వారంతా, దాని పరిపూర్ణ ప్రణాళిక, ఖచ్చితమైన అమలు, స్థిరమైన పట్టణీకరణ సూత్రాలు, ఉద్యోగ కల్పనపై ఆసక్తి, మరియు పరిసర ప్రాంతంపై చూపుతున్న సానుకూల ప్రభావం వంటి వివిధ అంశాలను ప్రశంసించారు.

చౌక దుకాణం వాహన సేవలు

జగనన్న కాలనీలో అందించాలి

తహశీల్దార్ ను కోరిన మున్సిపల్ కౌన్సిలర్లు

విశాలాంధ్ర – పలమనేరు: పలమనేరు మండలం కురపల్లె వద్ద ఉన్న వైయస్సార్ జగనన్న కాలనీకి చౌక దుకాణ బియ్యపు వాహనం వెళ్లడం లేదని పలమనేరు నూతన తాసిల్దార్ రంగనాయకులకు మున్సిపల్ కౌన్సిలర్లు శ్యామ్ సుందర్ రాజ్,నాగరాజు సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఈ కాలనీలో దాదాపు 3,000 మందికి పైగా నివాసం ఏర్పరచుకున్నారని, ఇక్కడ ఉన్న రేషన్ కార్డుదారులకు బియ్యం సరఫరా చేయకపోవడంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. దీంతో తాసిల్దార్ స్పందించి చౌక క దుకాణ వాహనం జగనన్న కాలనీ లో లబ్ధిదారులకు సరఫరా చేసేందుకు వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

చెన్నయ్య గారి పల్లె సమీపంలోని పంట పొలాలపై

ఒంటరి ఏనుగు దాడి- అరటి, వరి పైరుకు నష్టం

విశాలాంధ్ర -సోమల: మండల కేంద్రమైన సోమల పంచాయతీకి చెందిన చెన్నయ్య గారి పల్లె గ్రామ సమీపంలోని పంట పొలాలపై ఒంటరి ఏనుగు దాడి చేసి అరటి మొక్కలను వరి పైరు ను నష్టం కలిగించినట్లు రైతులు తెలిపారు. సోమశేఖర్, భాస్కర, రెడ్డప్ప రైతులకు చెందిన వరి పైరు పై ఒంటరి ఏనుగు నడుచుకుంటూ వెళ్లడంతో ఎనిమిది రోజుల క్రితం నాటిన పైరు ఎందుకూ పనికిరాకుండా పోయిందని రైతులు ఆవేదన చెందుతున్నారు. అరటి మొలకలు కూడా విరిచి వేసి నష్టం కలిగించినట్లు రైతులు తెలిపారు. ఆదివారం రాత్రి 10 గంటల వరకు పొలాల వద్ద ఉన్న తాము ఆ తర్వాత ఇండ్లకు వెళ్ళామని అటుపిమ్మట ఒంటరి ఏనుగు పొలాల పై దాడి చేసి వెళ్లినట్టుగా రైతులు అంటున్నారు. కాగా నెల్లిమంద, ముండ్రి వారి పల్లి గ్రామాల పరిధిలోని పలు పంట పొలాలపై ఏనుగులు తిరుగాడినట్టు సమాచారం.

తహసీల్దార్‌గా పుష్పకుమారి

విశాలాంధ్ర – కార్వేటినగరం: మండల తహసీల్దార్ పుష్పకుమారి సోమవారం పదవీబాధ్యతలు చేపట్టారు. గతంలో కర్నూలు జిల్లా కైలకుంట్ల మండలం నుంచి ఎన్నికల విధినిర్వహణలో భాగంగా చిత్తూరు జిల్లా కార్వేటినగరం మండలానికి బదిలీపై వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ సిబ్బంది అందుబాటులో ఉంటూ రెవిన్యూ సమస్యలపై వచ్చే రైతులకు పరిష్కారం చూపాలని సూచించారు. విధినిర్వహణలో సమయపాల విధిగా పాటించాలన్నారు. ఈ క్రమంలో భాగంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ తహసీల్దారు మర్యాదపూర్వకంగా కలసి శాలువతో ఘనంగా సన్మానించారు. అలాగే వైఎస్సార్సీపీ నాయకులు, ఎంపీటీసీలు, సర్పంచ్ కలసి సన్మానించారు. అదే విధంగా మండల సర్వేయర్ సురేష్ ఆధ్వర్యంలో విలేజ్ సర్వేయర్లు కలసి శాలువతో సన్మానించారు.

సీఎంను కలిసిన ఎమ్మెల్సీ బల్లి

విశాలాంధ్ర – గూడూరు : రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు వెలగపూడిలో సోమవారం ప్రారంభమయ్యాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి కలిశారు. తిరుపతి జిల్లా గూడూరు, వెంకటగిరి నియోజకవర్గాలలో పరిస్థితులపై సీఎం ఆరా తీశారు. తిరుపతి జిల్లాలోని అన్ని నియోజకవర్గాలు, తిరుపతి ఎంపీ స్థానాన్ని అత్యధిక మెజారిటీతో గెలిచేందుకు నాయకులతో కలిసి పనిచేయాలని సూచించినట్లు ఎమ్మెల్సీ తెలిపారు.

స్వర్ణముఖి బ్యారేజి కి నీటిని విడుదల చేయాలి

: మాజీ శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్

విశాలాంధ్ర – గూడూరు : స్వర్ణముఖి బ్యారేజీకి ఒక టీఎంసీ నీటిని విడుదల చేసి కోట, వాకాడు, చిట్టమూరు మండల ప్రజల దాహార్తిని, రైతులకు సాగునీటిని అందించాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సాయంత్రం గూడూరు టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల బాబు షూరిటీ భవిషత్ కి గ్యారెంటీ ప్రచార కార్యక్రమంలో భాగంగా వాకాడు, చిట్టమూరు, కోట మండలాలలో పర్యటించానన్నారు. ప్రజలు, రైతులు స్వర్ణముఖి బ్యారేజిలో జలాలు ఎండిపోవడంతో తాగు, సాగు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తన దృష్టికి తీసుకొచ్చారన్నారు. . స్వర్ణముఖి బ్యారేజి కింద ఉన్న చిట్టమూరు, కోట వాకాడు మండలాలలో రైతన్నలు 15 వేల ఎకరాల వరి సాగు చేస్తున్నారన్నారు.గతంలో స్వర్ణముఖి బ్యారేజికి తెలుగుగంగ కాలువ నుండి ఒక టీఎంసీ నీటిని విడుదల చేస్తామని పాలకులు హామీ ఇచ్చారన్నారు. , ఇప్పటి వరకు ప్రభుత్వం జలాలను విడుదల చేయలేదన్నారు. అధికారులు ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి నీటిని విడుదల చేయించి స్వర్ణముఖి బ్యారేజి పరిసర ప్రాంతాల సందున్న మండలాల ప్రజలకు తాగు, సాగు నీరు అందేలా చేయాలని కోరారు. ఆయన వెంట పలువురు టీడీపీ నాయకులు ఉన్నారు.

గణేశ్వరపురం, కొత్త కండ్రిగ గ్రామాలలో పర్యటించిన పులివర్తి వినీల్

విశాలాంధ్ర– తిరుపతి రూరల్ : మండలంలోని గణేశ్వరపురం, కొత్త కండ్రిగ గ్రామాల్లో సోమవారం మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని మరియు బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం జరిగింది ఈకార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు చంద్రగిరి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తినాని తనయుడు పులివర్తి వినీల్ పాల్గొన్నారు ముందుగా గణేశ్వరపురం చేరుకున్న ఆయనకు మండల పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి, మండల నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు అనంతరం పులివర్తి వినీల్ కు అడుగడుగునా ప్రజలు పులివర్తి వినీల్‌కి బ్రహ్మరథం పట్టారు గడప గడపలో మహిళలు కర్పూర హారతులు పట్టి సాదరంగా ఆహ్వానం పలికారు ఇంటింటికి వెళ్లి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు తెలుగు దేశం ప్రభుత్వం వచ్చిన వెంటనే మా కుటుంబం అండగా ఉంటామని భరోసా ఇచ్చారు ప్రతిపల్లెను ప్రగతి పథంలో నడిపేందుకు సహకరించాలని కోరారు మంచి పాలన కోసం మా నాన్న పులివర్తినాని ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నందుకు మెజార్టీతో గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు రాష్ట్రాభివృద్ధికి సహకరించండి తిరిగి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా గెలిపించుకునేందుకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా కష్టపడి పని చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో రావిళ్ళ గిరిబాబు, కె మధుసూదన్ రెడ్డి, కొట్టే నరసింహారెడ్డి, కొల్లంగుంట మునిరామిరెడ్డి, సాయి ప్రసాద్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, దినేష్ రెడ్డి, ఏనుగంటి మురళి నాయుడు, కొట్టే ధనుంజయ రెడ్డి, భాస్కర్ నాయుడు, వసంత నాయుడు, మణి నాయుడు, కార్యకర్తలు అభిమానులు మహిళలు పాల్గొన్నారు.

శ్రీచైతన్య పాఠశాలలో క్యాన్సర్‌పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : స్థానిక శ్రీరాంనగర్ కాలనీలోని శ్రీచైతన్య పాఠశాలలో ఈ నెల 4న అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు తల్లిదండ్రులకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఇందులో 7వ తరగతి (ఎస్4) విద్యార్థులు క్యాన్సర్ నివారణకు తీసుకోవలసిన చర్యలు, రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి చాలా చక్కగా అవగాహన కలిగించారు. ప్రిన్సిపల్ ఎ.రూపాదేవి మాట్లాడుతూ క్యాన్సర్ అనేది ప్రాణాంతకమైన వ్యాధి అని, నేడు ఈ వ్యాధితో ఎంతో మంది బాధపడుతున్నారని చెప్పారు. ఇది రాకుండా జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఇప్పుడు ఎంతో ఉందని, ఎందుకంటే ఇది శరీరంలో ఏ భాగానికైనా సోకి మనిషిని ఎంతో బాధపెడుతుందన్నారు. కాబట్టి దీనిని ప్రాథమిక దశలోనే ఎలా తెలుసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం సురేష్, కో ఆర్డినేటర్ బాలాజీ, డీన్ సుబ్రమణ్యం, ఇన్‌ఛార్జి అనూష, ఏఓ సురేష్ పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

విశాలాంధ్ర - పలమనేరు : పలమనేరు మండలం, కేటిల్ ఫారం సమీపంలో గల, ఏటి గడ్డఎల్లమ్మ గుడి ముందర గల కౌండిన్య నదిలో ఎవరో గుర్తు తెలియని మగవ్యక్తి, వయస్సు 40-50 సంవత్సరాల మధ్య ఉండిన అతను గత 3 రోజుల క్రితం నీళ్లలో పడి చనిపోయి ఉన్నాడు. సదరు వ్యక్తి ముదురు ఆకుపచ్చ రంగు నిలువు అడ్డగీతలు గల ఫుల్ షర్టు, బ్లూ రంగు ఫ్యాంటు ధరించి, అతని శరీరంపై జంధ్యం ఉన్నది. కావున సదరు వ్యక్తి యొక్క వివరాలు ఎవరికైన తెలిసిన యెడల వెంటనే పలమనేరు అర్బన్ పి.ఎస్, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ 9440796733,సబ్- ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ 9440796734 అయిన మా ఫోన్ నెంబర్లకు తెలియపరచగలరని పలమనేరు సి ఐ చంద్రశేఖర్ ఓ ప్రకటనలో తెలిపారు.

గూడూరు టీడీపీ అభ్యర్థిగా సునీల్ కుమార్ పేరు ఖరారు

సంబరాలు చేసుకున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు

విశాలాంధ్ర - గూడూరు : రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడిని గెలిపించేందుకు నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చేయాలని గూడూరు నియోజకవర్గ టిడిపి మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పిలుపునిచ్చారు. గూడూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పాశం సునీల్ కుమార్ ను అధిష్టానం ఖరారు చేస్తుందన్న సమాచారంతో గూడూరు టవర్ క్లాక్ సెంటర్, పార్టీ కార్యాలయం వద్ద అభిమానులు బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. పలువురు నాయకులు మాజీ ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో తప్ప వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు. రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడుని గెలిపించుకోవాలని లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సంబరాల్లో నాయకులు పులిమి శ్రీనివాసులు, బిల్లు చెంచరామయ్య, ఎండీ. రహీం, మస్తాన్ నాయుడు, శివకుమార్, ఇజ్రాయిల్, వెంకటేష్, సునీల్ పాల్గొన్నారు.

11న నగరిలో పిసిసి అధ్యక్షులు వైయస్ షర్మిల రెడ్డి రోడ్ షో

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : నగరి నియోజకవర్గం నగరి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 11వ తేదీ ఆదివారం సాయంత్రం 4 గంటలకు వై ఎస్ రాజశేఖర్ రెడ్డి ముద్దుబిడ్డ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు వైయస్ షర్మిల రెడ్డి నగరికి విచ్చేసి ఓం శక్తి ఆలయం నుండి నగరి బస్టాండ్ టవర్ క్లాక్ వరకు రోడ్ షో నిర్వహించి అనంతరం బహిరంగ సభ జరుగునని ఈ కార్యక్రమానికి నగరి నియోజవర్గం నుండి భారీగా కార్యకర్తలు, యువకులు, మహిళలు,అభిమానులు, ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు. తరువాత రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఎన్నికైన కార్వేటి నగరం మండలానికి చెందిన గోవర్ధన్ రెడ్డి మరియు జిల్లా నుండి ఎన్నికైన వైస్ ప్రెసిడెంట్ గా ఎమ్.ఎన్ .ఢిల్లీ, జనరల్ సెక్రటరీలు గా పురుషోత్తం రెడ్డి,దేశయ్య లను సన్మానించారు.ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి బాబు, పిసిసి సభ్యులు నటరాజ మొదలియార్,సుధాకర్ రాజు చిరంజీవి రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ అల్లా పిచ్చి, నగరి మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ కుమార్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ లోహిత రాజు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రెటరీ సతీష్,యువజన కాంగ్రెస్ జిల్లా ప్రెసిడెంట్ శివ, రజనీ దేశప్ప, సభాపతి రెడ్డి, గోపి, ఉదయ్, సుమన్, హరిబాబు, హరిహరరావు, దివాకర్, మోహన్, గోపాల్,గుణ,తంగవేలు,వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి అధికారం ఖాయం : పరిమళ వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర - గూడూరు : వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటేసి తనను గెలిపించాలని ఆ పార్టీ గూడూరు నియోజకవర్గ నాయకులు పరిమళ వెంకటేశ్వర్లు తెలిపారు. గూడూరు పట్టణంలోని ఆయన నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారం చేపట్టారు. ఇంటింటికి,దుకాణాలకు వెళ్ళి కర పత్రాలు అందించారు.గూడూరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఆ పార్టీ నియోజకవర్గ నాయకులు పరిమళ వెంకటేశ్వర్లు, తదితరులు కలిసి పట్టణంలోని పాత బస్టాండు, సంగం థియేటర్ రోడ్డు, ప్రాంతాల్లో పర్యటించారు. కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలు, వ్యాపారులకు వివరించారు. అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించిన కర పత్రాలు అందించారు. అనంతరం పరిమళ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్, చంద్రబాబు పాలనతో ప్రజలు విసిగి పోయారన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టనున్నారని తెలిపారు. షర్మిల నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతోందని, వచ్చే ఎన్నికల్లో తనకు ఓట్లేసి గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాల్మన్ రాజు, సతీష్ బాబు, కుడుముల రఘు రామయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కమ్మటి భోజనం చక్కటి రుచి భలే బాగుంది..

రెండోవ విద్యాశాఖ అధికారి ముని సుబ్రహ్మణ్యం

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : పేద విద్యార్థులు కొరకు రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో విద్యనభ్యసించే చిన్నా రులకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించేందుకు ఏపీ ప్రభుత్వం 'జగనన్న గోరు ముద్ద' పథకంలో పిల్లలకు కమ్మటి భోజనంతో చక్కటి రుచికరం ఏర్పాటు చేయడం భోజనం చాలా బాగుందని రెండవ మండల విద్యాశాఖ అధికారి ఆవుల ముని సుబ్రహ్మణ్యం అన్నారు. మండలంలోని నీర్పాకోట మండల పరిషత్ పాఠశాలలో సోమవారం మధ్యాహ్నం భోజనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం ద్వారా అందించే 'జగనన్న గోరుముద్ద ' పథకం నిర్వాహకులు చాలా జాగ్రత్తగా నిర్వహిస్తున్నారు ,ఈ పథకంలో భాగంగా గుడ్డు, చిక్కీ పొంగల్ వంటి ఎన్నో పోషకాహార.. విలువలు కలిగిన భోజనం అందిస్తున్నారు. రుచికరమైన శుచికరమైన పౌష్టికాహారాన్ని అందించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న గోరుముద్ద కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నారు. గిరిజన కాలనీలో చాలా రుచిగా విద్యార్థులకు భోజనం అందిస్తున్నారు. గత వారం రోజులుగా ప్రతి పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేస్తూ విద్యార్థులు భోజన సౌకర్యాలపై ఆరా తీస్తున్నామన్నారు.

14న సామూహిక ఉచిత అక్షరాభ్యాసం కార్యక్రమం

విశాలాంధ్ర - తిరుపతి: తిరుపతికి చెందిన చిగోరా ఆధ్యాత్మిక సేవా కేంద్రం ఆధ్వర్యంలో ఈ ఈనెల 14వ తారీఖున బుధవారం ఉదయం 8 గంటల నుంచి రెండు గంటల వరకు ఉచిత సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు.. ఆ సంస్థ నిర్వాహకులు చిత్రపు హనుమంతరావు తెలిపారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుపతిలోని రాముల వారి ఆలయం , దక్షిణ మాల వీధిలో ఉన్న తమ సంస్థలో గత 24 సంవత్సరాలుగా విద్యార్థులకు ఈ ఉచిత సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు... ఆయన తెలియజేశారు. అలాగే దీనితోపాటు 9 , 10 , ఇంటర్ విద్యార్థులకు కూడా చదువు బాగా రావాలని సరస్వతి కంకణాలను ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. రెండున్నర సంవత్సరాలు నిండిన బాల , బాలికలు ఈ కార్యక్రమంలో పాల్గొని అక్షరాభ్యాసం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. అన్ని కులాల వారు పాల్గొనవచ్చునని... బాసరకు వెళ్లలేని వారికి ఇది గొప్ప అవకాశం మన్నారు.. ప్రైవేటు , ప్రభుత్వ విద్యా సంస్థల లోని స్టూడెంట్స్ ఇందులో పాల్గొనవచ్చునన్నారు... ఇందుకోసం విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల పేర్లను 13వ తేదీ సాయంత్రం లోపు నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు జయలక్ష్మి , ద్వారకామణి , శేషగిరిరావు ల నెంబర్లు కు 9985532447, 6301192026, 9440271154సంప్రదించాలని ఆయన కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సేవ కేంద్రం సభ్యులు జయలక్ష్మి , పద్మావతి , సుబ్బారావు , అంబికా వెంకట్ , రామకృష్ణ , తదితరులు పాల్గొన్నారు.

ధార్మిక సదస్సులో చివరిరోజు స్వామీజీల అనుగ్రహ భాషణం

విశాలాంధ్ర- తిరుమల కల్చరల్: తిరుమల ఆస్థాన మండపంలో మూడు రోజుల పాటు జరిగిన శ్రీ వేంకటేశ్వర ధార్మిక సదస్సు సోమవారం ముగిసింది. చివరి రోజు పలువురు స్వామీజీలు అనుగ్రహ భాషణం చేశారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.శ్రీ వేదవర్ధన స్వామి, ఉడిపి మఠంచిన్నపిల్లలకు భగవంతుని పట్ల అవగాహన కల్పించేందుకు ప్రతి ఊరిలో వారానికి ఒకసారి ప్రవచనాలు, ప్రార్థన గురించి తెలపాలి. యువతను సన్మార్గంలో నడిపించడానికి కృషి చేయాలి. తిరుమల తిరుపతి దేవస్థానం చేస్తున్న ధార్మిక కార్యక్రమాలు చాలా బాగున్నాయి. సంతోషంగా ఉంది. తిరుమల తిరుపతి దేవస్థానం వారికి కృతజ్ఞతలు.శ్రీ పరవకొట్టై చిన్న ఆండవన్ శ్రీ శ్రీనివాస గోపాల మహాదేశికన్ స్వామి, పొండరికపురం ఆశ్రమం, శ్రీరంగంతిరుమల తిరుపతి దేవస్థానం ఇప్పటికే భక్తులకు అద్భుతంగా సేవలందిస్తోంది. సప్తగిరి పత్రిక ద్వారా మరింతగా వివరాలు తెలియవస్తున్నాయి. శ్రీనివాస కళ్యాణం ద్వారా అందరికీ భక్తిని చాటేలా చేస్తున్నారు. ధర్మ ప్రచారంలో తిరుమల తిరుపతి దేవస్థానానికి ప్రత్యామ్నాయం లేదని చెప్పవచ్చు. ఈ సేవ మరింత విజయవంతం కావాలి. పాఠశాలలు, కళాశాలల్లో పిల్లలకు నైతిక పోటీలు నిర్వహించి మన సంప్రదాయాలను కొనసాగించాలి. వేదాలను భారతదేశమంతటా ప్రచారం చేయాలి. విద్యేంద్ర తీర్థ స్వామీజీ, చిత్రాపూర్ మఠం, కర్నాటక. ధర్మాన్ని రక్షిస్తే అది మనల్ని రక్షిస్తుంది. హిందూ సనాతన ధర్మాన్ని అన్నిచోట్ల ప్రచారం చేయాలి. సమాజానికి సేవ చేయడం వల్ల మనకు పుణ్యఫలం దక్కుతుంది. ఇలాంటి ధార్మిక సదస్సు నిర్వహిస్తున్న టీటీడీ పాలకమండలి అధ్యక్షులకు, ఈవోకి ధన్యవాదాలు తెలుపుతున్నాము. సదాశివ ఆశ్రమ స్వామిజీ, శృంగేరి బ్రహ్మానంద మఠం, వారణాసి.శ్రీవిష్ణుసహస్ర నామ పారాయణం, సంస్కృత సుభాషితాలు ప్రత్యేకంగా బోధించాలి. పాశ్చాత్య సంస్కృతి పెచ్చరిల్లకుండా చర్యలు తీసుకోవాలి. టీటీడీ ధార్మిక, సేవా కార్యక్రమాలను అంతర్జాతీయ స్థాయికి విస్తరించాల్సిన అవసరం ఉంది.శ్రీ సువిద్యేంద్ర తీర్థ స్వామి, రాఘవేంద్ర మఠం, బెంగళూరు.టీటీడీ వారు వేద పరిరక్షణ చేయవలసిన ఆవశ్యకత ఉంది. వేద పరిరక్షణే ధర్మ పరిరక్షణ. గోసంరక్షణఆవశ్యకత వుంది.

ప్రజా సమస్యల పరిష్కారానికి పని చేయండి - కమిషనర్ అదితి సింగ్

విశాలాంధ్ర- తిరుపతి: తిరుపతి నగరంలోని ప్రజా సమస్యల పరిష్కారానికి పని చేయాలని మునిసిపల్ అధికారులనుద్దేశించి తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్ ఐఏఎస్ అన్నారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం డయల్ యువర్ కమిషనర్, అర్జీలు స్వీకరించే స్పందన కార్యక్రమంలో కమిషనర్ అదితి సింగ్ ఐఏఎస్ అర్జీలను స్వీకరించారు. స్పందనలో పాల్గొన్న డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ మాట్లాడుతూ చాలా ఏరియాల్లో అభివృద్ధి పనులు పెండింగులో వున్నాయని, పెండింగ్ పనులు చేపట్టేందుకు అధికారులు కృషి చేసేలా చూడాలని కమిషనర్ కు తెలియజేసారు. అనంతరం మునిసిపల్ స్టాండింగ్ కమిటి సభ్యులు, 25 వ వార్డ్ కార్పొరేటర్ నరసింహాచారి వినతిపత్రం ఇస్తూ పళణి

థియేటర్ వైపు వున్న రైల్వే అండర్ బ్రిడ్జ్ వద్ద కస్తూరి భాయ్ సంధు, పల్లిబిడ్డి వైపుగా ర్యాంప్ నిర్మించాలని నిర్ణయం తీసుకున్నా కూడా పనులు చేపట్టలేదని, వెంటనే ఆ పనులు చేపట్టాలని తెలిపారు. అదేవిధంగా 31వ డివిజన్ కార్పొరేటర్ సి.కె.రేవతి వార్డు మహిళలతో కలిసి వినతిపత్రం ఇస్తూ 31వ డివిజన్లో కొత్త రోడ్లు నిర్మించాలని కోరారు. అదేవిధంగా 1వ డివిజన్ కార్పొరేటర్ ఆధం రాధాకృష్ణ రెడ్డి, 50వ డివిజన్ కార్పొరేటర్ బోకం అనీల్ కుమార్ స్థానికులతో కలిసి వచ్చి వినతిపత్రం ఇస్తూ 1వ డివిజన్ సచివాలయం రోడ్డు, డిమార్ట్ పెట్రోల్ బంక్ ఎదురు రోడ్డు, బ్లూ రాక్ రెస్టారెంట్ ఎదురు రోడ్డు విస్తరణలో భాగంగా స్థలాలు కోల్పోయిన రైతులకు టిడిఆర్ బాండ్లు జారీ చేయాలని కోరారు. సోమవారం జరిగిన డయల్ యువర్ కమిషనర్ కు 9, స్పందనకు 34 సమస్యలపై ఫిర్యాదులు వచ్చినాయి. వాటిల్లో ముఖ్యంగా ఖాదీ కాలనీలో రోడ్డు విస్తరణ కోసం ట్యాంకు తొలగించాలని మళ్లీ ఆ ట్యాంకులు ఏర్పాటు చేయాలన్నారు. ఇందిరా మైదానంలో టెంకాయ్ వ్యాపారస్తులు వ్యర్థాలను వేసి అపరిశుభ్రం చేస్తున్నారని తెలిపారు.

గృహాల రిజిస్ట్రేషన్ వేగవంతం చేయాలి: జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లాలో జరుగుతున్న గృహాల రిజిస్ట్రేషన్ కార్యక్రమం వేగవంతంగా చేయాలని, డిప్యూటీ తాసిల్దార్లు నిత్యావసర వస్తువుల పంపిణీని పర్యవేక్షించాలని, ఆరోగ్య శ్రీ కార్డుల పంపిణీ వేగవంతంగా చేయాలని,కుల గణన పూర్తి చేసిన ప్రాంతాలలో అప్డేట్ వెంటనే చేయాలని జాయింట్ కలెక్టర్ పి .శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు.సోమవారం సాయంత్రం జాయింట్ కలెక్టర్ తాసిల్దా రులు,ఎంపీడీఓ లు, డీటీ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిం చారు.ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ.. జిల్లాలోని 402 సచివాలయాలలో రిజిస్ట్రేషన్ కార్యక్రమం జరుగుతోందని సాంకేతిక పరమైన సమస్యలు ఉన్నచోట వాటిని గుర్తించి వెంటనే పై అధికారులకు తెలిపి పరిష్కరించుకోవాలని తద్వారా రిజిస్ట్రేషన్ల కార్యక్రమం వేగవంతం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని మండలాలలో జరుగుతున్న ప్రక్రియ గురించి సమీక్షించారు. జిల్లాకు మొత్తం ఇప్పటి వరకు308544 ఆరోగ్యశ్రీ కార్డులు రావడం జరిగిందని,ఇప్పటివరకు 2,09,585 కార్డులు పంపిణీ చేయడం జరిగిందని మిగతా కార్డుల పంపిణీ వేగవంతం చేయించాలన్నారు. నిత్యావసర వస్తువుల పంపిణీ ఎండియూ ఆపరేటర్ల ద్వారా డీటిలు వేగవంతంగా సరఫరా చేయించాలనన్నారు. జిల్లాలో కుల గణన దాదాపు పూర్తి అయిందని వివరాలను వెంటనే అప్డేట్ చేయాలనన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల మధ్య దూరం, రూట్ వివరాలు రూట్ అధికారుల వివరాలు మెడికల్ క్యాంపులకు సంబంధించి ఏర్పాట్లు చేయాలని,అదే విధంగా రాష్ట్ర సరిహద్దులలో 1200 ఓట్లు పైగా ఒక పోలింగ్ కేంద్రంలో ఉంటే వెబ్ కాస్టింగ్ 50 శాతం వరకు నిర్వహించాలని,ఆ విధమైన ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. ఈ వీడియో కార్యక్రమంలో డిఆర్ఓ ఎన్.రాజశేఖర్, ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్ డాక్టర్ సుదర్శన్,డిపిఓ లక్ష్మిలతో పాటు చిత్తూరు,పలమనేరు ఆర్ డి ఓ లు చిన్నయ్య,మనోజ్ కుమార్ రెడ్డి,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఐఐటి, ఐజర్‌లలో పెండింగ్ పనులు మార్చి నాటికి

పూర్తి అయ్యేలా చర్యలు : కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : కేంద్ర విద్యాసంస్థలు ఐఐటి , ఐజర్ లలో పెండింగ్ పనులు మార్చి చివరి నాటికి పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీ శ సిఎస్ కి వివరించారు. సోమవారం మధ్యాహ్నం ఐఐటి, ఐజర్ కు సంబంధించిన పలు అంశాలపై విజయవాడ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కే.ఎస్ జవహర్ రెడ్డి సంబంధిత కార్యదర్శులతో, అధికారులతో కలిసి సంబంధిత జిల్లాల కలెక్టర్లతో వర్చువల్ విధానంలో సమీక్షించగా తిరుపతి కలెక్టరేట్ నుండి తిరుపతి జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జెసి శుభం బన్సల్, ఐఐటి, ఐజర్ సంస్థల ప్రతినిధులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఎస్ గారికి జిల్లా కలెక్టర్ వివరిస్తూ ఐఐటి, ఐజర్ విద్యా సంస్థలకు సంబంధించిన పెండింగ్ అంశాలను రానున్న మార్చి చివరి నాటికి పూర్తి చేసేలా చర్యలు చేపడుతున్నామని వివరించారు. త్వరలోనే సమన్వయ సమావేశం నిర్వహించి బస్ షెల్టర్, వీధి దీపాలు, సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ త్రాగునీరు తదితర పెండింగ్ సమస్యలపై పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఐఐటి, ఐజర్ ప్రతినిధులకు తెలిపారు.ఈ సమావేశంలో ఐఐటి, ఐజర్ ప్రతినిధులు, జి సెక్షన్ సూపరింటెండెంట్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

హమాలి కార్మికులకు

సంక్షేమ బోర్డ్ ను ఏర్పాటు చేయాలి

12 న రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా

విశాలాంధ్ర-తిరుపతి : ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గల హమాలీ యూనియన్ జిల్లా కౌన్సిల్ సమావేశం తిరుపతి బైరాగి పట్టెడ లో గల ఎఐటియుసి జిల్లా కార్యాలయంలో జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎన్ చంద్రశేఖర్ రెడ్డి హమాలీ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్ డి రవి పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హమాలి కార్మికుల శ్రమను ఏ ప్రభుత్వాలు గుర్తించడం లేదని సమాజ సేవకు పేద ప్రజలకు సరుకులు అందివ్వడంలో వ్యవసాయ రంగం భవన నిర్మాణ రంగం లో. పనిచేస్తున్న కార్మికులకు ఉపాధి కి కావాల్సిన సరుకులను లోడింగ్ అన్. లోడింగ్ చేసి అందరికీ ఉపాధి చూపించడంలో హమాలి కార్మికుల శ్రమ ఎంతో ఉందని ఆ శ్రమను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించడం లేదని అందుకోసం హమాలి కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి అని అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు వారు తెలియజేశారు.అలాగే దేశంలో వ్యవసాయ రంగం నిర్మాణరంగం తర్వాత అతి పెద్ద రంగం హమాలీరంగం ఇలాంటి వ్యవస్థ కలిగిన రంగాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించకపోవడం దురదృష్టకరమని హమాలీలు ఒళ్ళు వంచి పని చేయకపోతే ప్రజలకు నిత్యవసర సరుకులు అందవు. సిమెంటు కమ్మి. పెయింట్ ఇటుక ఇసుక కలప కరెంటు సామాన్లు తదితర వస్తు సామాగ్రి మోయకపోతే అందమైన భవనాలు తయారు కావు. లక్షలు మంది భవన నిర్మాణ కార్మికులకు పనులు దొరకవు ఎరువులు పురుగు మందులు విత్తనాలు ఎత్తడం దించడం చేయకపోతే వ్యవసాయ రంగం ముందుకు సాగదు హమాలీ వ్యవస్థ లేకపోతే ప్రజా రవాణా చాలా కష్టతరమవుతుంది హమాలీ తన బతుకులు అంతా బజారుకు దార పోసి చీకటిలో బతుకు నీడ్చుతున్నాడు నిరంతరం ఇలా లోడింగ్ అన్లోడింగ్ పనులు చేసి అనారోగ్యాల పాలవుతున్నారు ముఖ్యంగా అనేక రకాల ఆరోగ్య సమస్యలు వస్తూ ఉన్నాయి 40 ఏళ్లకే ముసలితనం వస్తోంది ఇన్ని కష్టాలు పడుతున్న హమాలీ కార్మికులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అండగా నిలబడాలి. అలాంటి పరిస్థితి దేశంలో లేదు అందుకే రాష్ట్రంలో హమాలీ కార్మికులకు సంక్షేమ చట్టం తీసుకురావాలని సంక్షేమ చట్టం ద్వారా హమాలి కార్మికులకు కేరళ తరహాలో ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం అదేవిధంగా 45 సంవత్సరములు దాటిన వారికి పింఛన్ సౌకర్యం ప్రమాదవశాత్తు ఏమైనా యాక్సిడెంట్లు అయితే ఇన్సూరెన్స్ సౌకర్యం పిల్లల చదువులకు పెళ్లిళ్లకు ప్రభుత్వం వైపు నుండి ఆర్థిక సహకారం ఇలా భవన నిర్మాణ కార్మికుల తరహాలో సంక్షేమ చట్టం కూడా హమాలీ కార్మికులకు ఉండాలని అందుకోసం ఏఐటియుసి పోరాడుతుందని ఇందులో హమాలీ కార్మికుల పెద్ద ఎత్తున కదలి రావాలి అని వారు పిలుపునిచ్చారు.ఇంకా ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ జిల్లా కార్యదర్శి బాబు నాయకులు నాగరాజు సుబ్రమణ్యం సుధీర్ మునికృష్ణ సింగిల్ కే నాగరాజ్ సారధి భాష చిన్నప్ప తదితరులు పాల్గొన్నారు .

ముచ్చివోలు చెరువులో పడి

ఇద్దరు మృతి

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం ముచ్చివోలులో చెరువులో పడి ఇద్దరు మహిళలు మృతి చెందిన సంఘటన సోమవారం జరిగింది. ముచ్చివోలుకు చెందిన రామలక్ష్మమ్మ(62), ఆమె కుమార్తె, మాజీ ఎంపీటీసీ శంకరయ్య భార్య మునిరత్నమ్మ(35) అనే వారు బర్రెలు కాయడానికి వెళ్లారు. బర్రెలను ముచ్చివోలు చెరువులోకి మేత కోసం తీసుకెళ్లారు. చెరువు వద్దే మధ్యాహ్నం భోజనం చేసినట్లు ఆనవాళ్లు ఉన్నాయి. బర్రెల కాయడానికి వెళ్లిన రత్నమ్మ, మునిరత్నమ్మ ఇద్దరూ సాయంత్రమైనా ఇంటికి రాక పోవడంతో కుటుంబ సభ్యులు చెరువు వద్దకు వెళ్లారు. అక్కడ ఓ నీటి గుంట వద్ద వారు భోజనం తీసుకెళ్లిన క్యారియర్ కనిపించింది. దీంతో అక్కడ వెతకగా నీటిలో మునిగి చనిపోయినట్లు గుర్తించారు. వీరు ఎలా పడిపోయారో అంతుచిక్కడం లేదు. ప్రమాదవశాత్తు ఈ సంఘటన జరిగి ఉంటుందని స్థానికులు చెబుతున్నారు.

ఘనంగా ముగిసిన

శ్రీ వేంకటేశ్వర ధార్మిక సదస్సు

తీర్మానాలను మీడియాకు వెల్లడించిన టీటీడీ ఛైర్మన్ కరుణాకరరెడ్డి



విశాలాంధ్ర - తిరుమల : తిరుమలలోని ఆస్థానమండపంలో మూడు రోజుల పాటు జరిగిన శ్రీ వేంకటేశ్వర ధార్మిక సదస్సు సోమవారం ఘనంగా ముగిసింది. ఈ సదస్సులో పీఠాధిపతులు, మఠాధిపతుల సూచనలతో చేసిన తీర్మానాలను చివరి రోజు టీటీడీ ధర్మకర్తల మండలి ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి మీడియాకు వెల్లడించారు.ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ 1933వ సంవత్సరంలో శ్రీ వేంకటేశ్వరస్వామివారి దివ్య వైభవాన్ని, సనాతనధర్మాన్ని ప్రపంచమంతటా ప్రచారం చేయటానికి తిరుమల తిరుపతి దేవస్థానముల ఆవిర్భావం జరిగిందన్నారు. దాససాహిత్య ప్రాజెక్టు, మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ వ్మాయ ప్రాజెక్టు, అన్నమాచార్య ప్రాజెక్టు, ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు, నాలాయిర దివ్యప్రబంధ పారాయణ ప్రాజెక్టు, శ్రీనివాస కల్యాణోత్సవ మరియు శ్రీ వేంకటేశ్వర వైభవోత్సవ ప్రాజెక్టు తదితర ప్రాజెక్టుల ద్వారా ధార్మిక కార్యక్రమాలను దేశవ్యాప్తంగా తీసుకెళుతున్నామని చెప్పారు. దశాబ్దాల క్రితమే శ్రీ వేంకటేశ్వర గోసంరక్షణశాల ద్వారా గోసంరక్షణకు టీటీడీ శ్రీకారం చుట్టిందన్నారు. శ్రీ వేంకటేశ్వరస్వామివారి వైభవాన్ని దశదిశలా వ్యాపింపచేయడానికి శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్‌ను తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషల్లో ఏర్పాటుచేసి ప్రపంచవ్యాప్తంగా శ్రీవారి వైభవాన్ని చాటుతున్నట్టు వివరించారు.గతంలో తాను ఛైర్మన్‌గా ఉన్నపుడు 2007, 2008లో రెండు సార్లు ధార్మిక సదస్సులు నిర్వహించామన్నారు. ఆ సదస్సుల్లో స్వామీజీలు చేసిన సూచనల ఆధారంగానే దళితగోవిందం, మత్స్య గోవిందం, అర్చకులకు శిక్షణ, కల్యాణమస్తు వంటి అనేకానేక ధార్మిక కార్యకలాపాలకు శ్రీకారం చుట్టామని తెలియజేశారు. శ్రీవారి అనుగ్రహంతో దాదాపు 17 ఏళ్ల తరువాత మళ్లీ ధర్మప్రచారాన్ని ముందుకు తీసుకెళ్లే అవకాశం తనకు దక్కిందన్నారు. హిందూ ధర్మాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేసేందుకు మూడు రోజులుగా జరుగుతున్న ధార్మిక సదస్సులో ఎందరో మహానుభావులైన పీఠాధిపతులు, మఠాధిపతులు తమ అమూల్యమైన సూచనలను అందించారని చెప్పారు.శ్రీ వేంకటేశ్వర ధార్మిక సదస్సు తీర్మానాలు హిందూమతంలో చేరాలనుకునేవారికి పవిత్రజల సంప్రోక్షణ ప్రక్రియఈ సదస్సుకు వచ్చిన పలువురు స్వామీజీల ఏకకంఠ అభిప్రాయాన్ని అనుసరించి ఇతర మతస్తులు ఎవరైనా స్వచ్ఛందంగా హిందూ మతంలోకి మారడానికి శ్రద్ధతో ఇష్టపడి వచ్చేవారి కోసం తిరుమలలో ఒక ప్రాంగణం ఏర్పాటుచేసి పవిత్రజల ప్రోక్షణంతో విధిపూర్వకంగా ప్రక్రియను నిర్వహించి స్వాగతించాలని, ఒకసారి శ్రీవారి దర్శనం కల్పించాలని సదస్సు తీర్మానించింది.పురాణ ప్రచారం సమాజంలో పిల్లల నుంచి పెద్దల వరకు హైందవధర్మాన్ని సరళంగా అందరికీ అర్థమయ్యే విధంగా చెప్పేవి పురాణాలు. కనుక పురాణముల విస్తృత ప్రచారం చేయుటకు అదేవిధంగా సామర్థ్యం కలిగిన పురాణ ప్రవచనకర్తలకు శిక్షణనిచ్చుట అవసరం అని సదస్సు తీర్మానించింది. తిరుపతిలో పవిత్ర వాతావరణం తిరుమల చేరుకోవాలంటే యాత్రి కులందరూ తప్పనిసరిగా తిరుపతికి రావలసిందే. కనుక యాత్రికులకు తిరుమలలో లాగే తిరుపతిలో కూడా సంపూర్ణమైన ఆధ్యాత్మిక వాతావరణం, భక్తిభావన కలగాలి. అందుకు తగినట్లుగా తిరుపతిని మార్చాలని సదస్సు తీర్మానించింది.సమైక్యతా భావం పెంపొందించడం, మతాంతీకరణ నివారణోపాయాలు నానాటికీ హిందూ సమాజం బలహీనం కావడానికి కారణం కొన్ని వర్ణ, వర్గాల పట్ల కొందరికి ఉన్న వివక్షతో కూడిన దృష్టి ప్రధానాంశం. అందువలన ఆయా జాతులవారు హిందూసమాజానికి దూరం అవుతున్నారు. వారినందరినీ కలుపుకుని సనాతన ధర్మం అందరిదీ అని చెప్పడానికి అన్ని విధాలుగానూ ప్రయత్నించాలన్నారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో
దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను.
ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.
పనిచేయవలసిన మండలాలు :
తిరుపతి, వడమాలపేట, డక్కిలి, దొరవారిసత్రం, తడ, సూళ్ళూరుపేట రూరల్,గూడూరు రూరల్,
వెంకటగిరి రూరల్, నగరి, పూతలపట్టు, ఐరాల, తవణంపల్లి, పెనుమూరు,
ఎస్.ఆర్.పురం, చిత్తూరు రూరల్, పలమనేరు రూరల్, గుడుపల్లి, శాంతిపురం
గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి
సంప్రదించవలసిన నెంబరు: 94909 52134